

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నేడు ఢిల్లీకి సీఎం

- రెండ్రోజులపాటు హస్తినలో పర్యటన
- కేంద్రమంత్రులతో కీలక సమావేశాలు
- పలు కార్యక్రమాలతో ముఖ్యమంత్రి బిజీ బిజీ

3

# పాలసీ తప్పొద్దు.. నాణ్యత తగ్గొద్దు



- మద్యం పాలసీ పారదర్శక అమలే ప్రభుత్వ విధానం
- పేదల జేబులు గుల్ల కాకూడదు...ఆరోగ్యం దెబ్బతినకూడదు
- అందుకోసమే దేశంలో ఎక్కడాలేని విధంగా మద్యం ధరల తగ్గింపు
- కొత్త విధానంతో అక్రమ మద్యానికి చెక్..
పెరిగిన ప్రభుత్వ ఆదాయం
- ఎక్సైజ్ శాఖ సమీక్షలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- ప్రజారోగ్యంలో వచ్చిన మార్పుపై గణాంకాలు రూపొందించాలని ఆదేశం

2

*మద్యం విధానంలో పారదర్శకతే ప్రధానమని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి రాజీలేదని తేల్చి చెప్పారు. సోమవారం అబ్కారీ శాఖపై నిర్వహించిన సమీక్షలో అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాల్సిందిగా ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే జరగాలని అధికారులకు తేల్చి చెప్పారు. ప్రజల ఆరోగ్యంకంటే ఏదీ ముఖ్యం కాదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీల్లేదని హెచ్చరించారు. ప్రజారోగ్యంపై ప్రభావం పడకుండా నాణ్యమైన మద్యాన్ని మాత్రమే విక్రయించేలా చూడాలని స్పష్టం చేశారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు ఆస్కారమున్న ప్రాంతాల్లోనూ మైక్రో బ్రూవరీలను అనుమతించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.*

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

- రాజరికపు పోకడలకు దూరం
- నిరాడంబరత, ముక్కుసూటితనం ఆయన ప్రత్యేకత
- పైరవీలకు ఆమడదూరం



## రాష్ట్రానికి గర్వకారణం

*- సీఎం చంద్రబాబు అభినందనలు*

## గవర్నర్ పదవికే వన్నె తెస్తారు

*- మంత్రి లోకేష్ అభినందనలు*

6

## ఇక 'స్వచ్ఛత' అవార్డులు!

- స్వచ్ఛాంధ్ర సాధనకు స్థానిక సంస్థల మధ్య పోటీ
- నెట్ జీరో వేస్ట్ లక్ష్యంగా సర్క్యులర్ ఎకానమీ
- సర్క్యులర్ ఎకానమీ కింద వచ్చే యూనిట్లకు ప్రోత్సాహకాలు
- స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రపై సీఎం చంద్రబాబు సమీక్ష

5

## ఫైబర్ నెట్‌ను గాడిన పెడదాం



- రాజకీయ అవసరాల కోసమే గత ప్రభుత్వం నాశనం చేసింది
- వైసీపీ నిర్వాకంతో 8.7 లక్షలనుంచి 4.5 లక్షలకు పడిపోయిన కనెక్షన్లు
- ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి నిధుల దుర్వినియోగం
- కొత్త విధానాలు అమలు చేసి ..కనెక్షన్లు పెంచుకోవాలి
- ఏపి స్టేట్ ఫైబర్ నెట్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం
- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి సీఎం ఆమోదం

4

## ముందు హెచ్చరికలు..
# వినకుంటే పెనాల్టీలే!

- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలపై సీఎం దిశానిర్దేశం
- నేరాల కట్టడికి అనుమానితులపై నిఘా పెట్టండి
- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- సాంకేతికత అందించడమే కాదు... అర్థమయ్యేలా చెప్పాలి
- ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికం
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

5

## ఇది ఏపీకి ఏఐ వరం

- *బిర్లా ఏఐ ప్లస్ క్యాంపస్ ప్రకటనపై చంద్రబాబు కృతజ్ఞతలు*
- *ఉన్నత విద్యపై సాహసోపేత అడుగులంటూ ప్రశంసలు*

5

## సామాన్యులకూ డ్రోన్ సేవలు

- సేద్యం సహా వివిధ రంగాలకు అందించేలా పోర్టల్
- ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

5

## టెక్ రాజధానిగా అమరావతి
## అభివృద్ధిలో కీలక మైలురాయి

- బిట్స్ ఏఐ ప్లస్ క్యాంపస్‌పై మంత్రి లోకేష్ హర్షం
- ఆదిత్య బిర్లాకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి

8

## రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు

- నీట్, జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకర్లకు మంత్రి లోకేష్ అభినందనలు

8

## మంగళగిరి రోడ్లపై వంద రోజుల ఛాలెంజ్

- గుంతలు లేని రోడ్ల నియోజకవర్గంగా తీర్చి దిద్దాలి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- చెత్త తరలింపు, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు ఆధునాతన వాహనాలు
- లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

7



## విద్యారంగంపై
## సాక్షి విషప్పు రాతలు

జగన్ విషాన్ని నారావారిపై చిమ్మిన వర్ధెల్లి మురళి కుతంత్రం- 25

13.07.2025న అవినీతి విషపుత్రిక 'సాక్షి' ఎడిట్ పేజీలో "విద్యారంగంపై విషపు చూపు" అనే శీర్షికతో సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి.. ముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులపై ఒక భారీ వ్యాసంలో విషం చిమ్మారు. ఎవరిది విషమో.. ఎవరిది విజ్ఞానమో.. తెలియజేసే సమగ్ర పట్టిక -3వ పేజీలో

# పాలసీ తప్పొద్దు.. నాణ్యత తగ్గొద్దు

- మద్యం పాలసీ పారదర్శక అమలే ప్రభుత్వ విధానం
- పేదల జేబులు గుల్ల కాకూడదు.. ఆరోగ్యం దెబ్బతినకూడదు
- అందుకోసమే దేశంలో ఎక్కడాలేని విధంగా మద్యం ధరల తగ్గింపు
- కొత్త విధానంతో అక్రమ మద్యానికి చెక్.... పెరిగిన ప్రభుత్వం ఆదాయం
- ఎక్సైజ్ శాఖ సమీక్షలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు
- ప్రజారోగ్యంలో వచ్చిన మార్పుపై గణాంకాలు రూపొందించాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): మద్యం విధానంలో పారదర్శకతే ప్రధానమని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎలాంటి రాజీలేదని తేల్చి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే జరగాలని అధికారులకు తేల్చి చెప్పారు. ప్రజల ఆరోగ్యంకంటే ఏదీ ముఖ్యం కాదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీల్లేదని హెచ్చరించారు. ప్రజారోగ్యంపై ప్రభావం పడకుండా నాణ్యమైన మద్యాన్ని మాత్రమే విక్రయించేలా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున నకిలీ బ్రాండ్లు విక్రయాలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయని తద్వారా ప్రజల ఆరోగ్య పాడైందని చంద్రబాబు గుర్తు చేశారు.

### నకిలీ బ్రాండ్లతో ప్రజారోగ్యంపై ప్రభావం

నకిలీ మద్యం బ్రాండ్ల కారణంగా ట్రేడ్ డైవర్ట్ అయ్యిందని.. తద్వారా రాష్ట్రం ఆదాయం కోల్పోయిందని సీఎం అన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతిందన్నారు. 2014నుంచి 2019 మధ్య అమలైన మద్యం పాలసీ ఎలా ఉంది.. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానంపై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందుంచాలని సీఎం స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన నూతన మద్యం పాలసీతో ఏపీ రెవెన్యూ పెరిగిందని స్పష్టం చేశారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయం ఇప్పుడు రికవరీ వచ్చిందన్నారు. గతంలో జే బ్రాండ్ల కారణంగా గంజాయికి, డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని.. ప్రజారోగ్యంపై తీవ్రంగా ప్రభావం పడిందని గుర్తు చేశారు. అలాగే స్వార్థం కోసం గత పాలకులు తెచ్చిన సొంత బ్రాండ్లు ఇప్పుడు కనిపించకుండా పోయాయన్నారు. ప్రజలు కూడా దీన్ని గుర్తించాలని సీఎం చంద్రబాబు కోరారు.

### మార్కెట్ లో ఉన్నవి ప్రముఖ బ్రాండ్లే

గత ప్రభుత్వ హయాంలో విక్రయించిన నకిలీ మద్యం బ్రాండ్లను ఎంతవరకు అరికట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాసిరకమైన బ్రాండ్లు ఇంకా ఏమైనా మార్కెట్‌లో కొనసాగుతున్నాయా? అని సీఎం ఆరా తీశారు. గతంలో విస్తృతస్థాయిలో విక్రయించిన అనామక మద్యం బ్రాండ్లు.. నూతన పాలసీ అమలుతో పూర్తిగా తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం అన్ని ప్రముఖ బ్రాండ్లు ఇప్పుడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. గతంలో మార్కెట్లో 68 శాతంమేర అనామక బ్రాండ్లకు చెందిన మద్యమే అందుబాటులో ఉండేదని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ నాసిరకం బ్రాండ్ల విక్రయం జరక్కుండా చూస్తున్నామని సీఎంకు తెలియచేశారు. దేశీయ, విదేశీ కంపెనీలకు చెందిన ప్రముఖ బ్రాండ్లన్నీ ఏపీ మార్కెట్‌లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

### చరిత్రలో తొలిసారి తగ్గిన మద్యం ధరలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ అమలు అనంతరం అబ్కారీ శాఖ చరిత్రలో తొలిసారి మద్యం ధరలు దిగి వచ్చాయి. మద్యంపై గతంతో పోలిస్తే కనీసం రూ.10 నుంచి 100 వరకూ ధరలు తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పేద ప్రజల జేబులు కొల్లగొట్టేలా ప్రభుత్వం వ్యవహరించకూడదు. దోపిడీ ఉండకూడదనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా మద్యం ధరలు తగ్గించామని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఈ కారణంగా ప్రతీ నెలా కొనుగోలుదారులపై రూ.116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. మరోవైపు పర్మిట్ రూమ్‌లను అనుమతించే అంశంపై కమిటీ అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పర్మిట్ రూంలు లేకపోవడంవల్ల ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగుతున్నారని... ఇది సమస్యలకు కారణం అవుతుందని అధికారులు వివరించారు. దీన్ని నివారించేందుకు పెద్దఎత్తున కేసులు నమోదు చేస్తున్నా... పూర్తిగా నివారించ లేకపోతున్నామని... పర్మిట్ రూంలు ఇచ్చి అక్కడి వరకే పరిమితం చేస్తే మంచిది అధికారులు వివరించారు. అలాగే పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు ఆస్కారమున్న ప్రాంతాల్లోనూ మైక్రో బ్రూవరీలను అనుమతించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ఎక్సైజ్ ఏఐ ద్వారా డేగకన్ను పెట్టండి

అబ్కారీ శాఖలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిస్టిలరీల నుంచి బెవరేజెస్ కార్పోరేషన్ వరకూ అలాగే దుకాణాల వరకూ వాహనాల కదలికలపై రియల్ టైమ్‌లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే ఆన్ లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని డిజిటల్ లావాదేవీల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా చూడాలని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఎక్కడా బెల్ట్ దుకాణాలు ఉండడానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. డేటా అనలటిక్స్ ద్వారా ఎప్పటికప్పుడు దుకాణాల్లోని స్టాక్స్‌పై కూడా అంచనాకు రావాలని పేర్కొన్నారు. బెల్లపు ఊట, నాటు సారా తయారీలాంటి వాటిపై డ్రోన్స్‌తో నియంత్రణ సాధించాలని స్పష్టం చేశారు. సమీక్షకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సామాన్యులకూ డ్రోన్ సేవలు

- సేద్యం సహా వివిధ రంగాలకు అందించేలా పోర్టల్
- ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్‌ను సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం, ఇన్ఫ్రా, విపత్తు నిర్వహణవంటి అంశాల్లో పోర్టల్ సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. అలాగే డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూరిటీ, మ్యాపింగ్‌వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అమరావతి (చైతన్య రథం): అన్నమయ్య జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు.

ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు నివేదించారు.

రాజంపేటనుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు.

మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# నేడు ఢిల్లీకి సీఎం

- రెండ్రోజులపాటు ఢిల్లీలో చంద్రబాబు పర్యటన
- హస్తినలో కేంద్రమంత్రులతో కీలక సమావేశాలు
- పలు కార్యక్రమాలతో ముఖ్యమంత్రి బిజీ బిజీ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (మంగళవారం) ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. దేశ రాజధానిలో ఆయన రెండు రోజులపాటు పర్యటిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక సమావేశాల్లో పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కేంద్రంతో చర్చించనున్నారు.

**పర్యటన వివరాలు...**

జులై 15న ఉదయం గన్నవరం విమానాశ్రయంనుంచి బయలుదేరి 11:45 గంటలకు ఢిల్లీ చేరుకుంటారు.

మధ్యాహ్నం 1:00 గంటకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమవుతారు.

మధ్యాహ్నం 2:30 గంటలకు 1-జన్‌పథ్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సరస్వత్‌తో భేటీ అవుతారు.

మధ్యాహ్నం 3:00 గంటలకు ఢిల్లీ మెట్రో ఎండీతో సమావేశమవుతారు. రాష్ట్రంలో మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చిస్తారు.

మధ్యాహ్నం 3:30 గంటలకు మూర్తి మార్గ్-3లో జరిగే పీవీ నర్సింహారావు సంస్మరణ సభలో ప్రసంగిస్తారు.

రాత్రి 7:00 గంటలకు కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమవుతారు.

జులై 16న ఉదయం 10:00 గంటలకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుక్ ఎల్ మాండవీయతో భేటీ అవుతారు.

మధ్యాహ్నం 2:30 గంటలకు జలశక్తి భవన్‌లో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమవుతారు.

సాయంత్రం 4:30 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అవుతారు.

రాత్రికి ఢిల్లీలోనే బస చేసి, జులై 17న గురువారం ఉదయం 9:30 గంటలకు అమరావతికి బయలుదేరుతారు. పర్యటనలో ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించి, అవసరమైన నిధులు, ప్రాజెక్టులకు మద్దతు కోరనున్నారు.


# విద్యారంగంపై సాక్షి విషపు వ్రాతలు

## జగన్ విషాన్ని నారావారిపై చిమ్మిన వర్దెల్లి మురళి కుతంత్రం- 25

**13.07.2025న అవినీతి విషపుత్రిక 'సాక్షి' ఎడిట్ పేజీలో "విద్యారంగంపై విషపు చూపు" అనే శీర్షికతో సాక్షి ఉద్యోగి వర్దెల్లి మురళి.. ముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులపై ఒక భారీ వ్యాసంలో విషం చిమ్మారు. క్రింది పట్టిక చూస్తే ఎవరిది విషమో? ఎవరిది విజ్ఞానమో? స్పష్టమౌతుంది**

| విషయం | చంద్రబాబు పాలనలో.. లోకేష్ సారథ్యంలో | జగన్ పాలనలో |
|---|---|---|
| 1. నాణ్యమైన విద్యలో దేశంలో ఏపీ స్థానం<br>ఆధారం: నీతి ఆయోగ్ నివేదిక | 3వ స్థానం | 19వ స్థానానికి దిగజార్చారు |
| 2. ప్రభుత్వ బడులలో 6-14 ఏళ్ల విద్యార్థుల హాజరు శాతం<br>ఆధారం: అషర్ నివేదిక | 63.2 శాతం | 61.8 శాతానికి తగ్గింది |
| 3. తాగునీటి సౌకర్యం గల ప్రభుత్వ స్కూళ్లు | 58.1శాతం | 55.9శాతం |
| 4. మరుగుదొడ్ల సౌకర్యం గల స్కూళ్లు | 86.4 | 78.4 |
| 5. ఉపాధ్యాయ నియామకాలు | - లోకేష్ సారథ్యంలో 16,347 తుది దశ<br>- 2014-19 చంద్రన్న పాలనలో 18 వేలు భర్తీ<br>- టీడీపీ పాలనలో మొత్తం 1.96 లక్షల నియామకాలు | - మెగా డిఎస్సీపై మాట తప్పాడు<br>- ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ కూడా పూర్తి చేయలేదు<br>- ఉపాధ్యాయులకు సరిగా జీతాలు ఇవ్వలేదు |
| 6. అమ్మఒడి/ తల్లికి వందనం | - ఎందరు పిల్లలున్నా అందరికీ వర్తింపు<br>- రూ.13 వేల నుండి రూ.52 వేలు లబ్ది<br>- 67 లక్షల మంది విద్యార్థులకు లబ్ది | - ఇద్దరికి ఇస్తానన్న హామీపై మాట తప్పాడు<br>- ఒక్కరికే రూ.13వేలు మాత్రమే<br>- 42 లక్షల మందికే లబ్ది |
| 7. ఫీజురీయింబర్స్‌మెంట్ | - 2014-19 మధ్య 16 లక్షల మందికి లబ్ది<br>- జగన్ పెట్టిన బకాయిల్ని లోకేష్ తీర్చారు | - 11 లక్షల మందికి లబ్ది.<br>- ఫీజు రీయింబర్స్‌మెంట్, చిక్కీలు వగైరాలకు రూ.6,100 కోట్లు బకాయిలు |
| 8. పాఠశాలల విలీనం | - విలీనం చేసే జగన్ జీవో 117 రద్దు<br>- పేదల కాలనీల్లో పాఠశాలలు కొనసాగింపు | - జీవో 117 తెచ్చి పేదల కాలనీల్లో 4234 పాఠశాలల మూసివేత<br>- 12 లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు |
| 9. వన్ టీచర్ వన్ క్లాస్ | 9,600 పాఠశాలలకు పెంపు | 1,200 పాఠశాలలకే పరిమితం |
| 10. విదేశీ విద్య ఎందరికి? | 4,923మందికి | 119 మందికి |
| 11. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం | తిరిగి ప్రవేశపెట్టారు | రద్దు చేశారు |
| 12. గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ల హానరోరియం | గంటకు రూ.375నకు పెంపు | గంటకు రూ.150 మాత్రమే |
| 13. పదవ తరగతి ఉత్తీర్ణతా శాతం | 81.14 శాతం | 69.76 శాతానికి తగ్గింది |
| 14. వైస్ ఛాన్సలర్ల నియామకం | ఉన్నత విద్యా ప్రమాణాలు, సామాజిక న్యాయం ప్రమాణాలుగా ఉత్తమ ప్రొఫెసర్ల నియామకం | - జగన్‌రెడ్డి భజనే ప్రామాణికం<br>- సామాజిక న్యాయానికి గండి<br>- యూనివర్శిటీలను పార్టీ కేంద్రాలుగా మార్పు |
| 15. విద్యా పథకాలకు పేర్లు | - డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం<br>- సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర<br>- అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారాలు | -జగనన్న మధ్యాహ్న భోజనం<br>- జగనన్న విద్యా కానుక<br>- జగనన్న ఆణిముత్యాలు |
| 16. విద్యాలయాల్లో అసాంఘిక కార్యక్రమాలు | గంజాయి/ డ్రగ్స్‌పై ఈగల్ ద్వారా ఉక్కుపాదం | - వైసీపీ డ్రగ్స్, గంజాయి మాఫియా.<br>- యువతను నిర్వీర్యం చేశాయి |


- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



చైతన్యరథం

# ఫైబర్ నెట్‌ను గాడిన పెడదాం

- రాజకీయ అవసరాల కోసమే గత ప్రభుత్వం నాశనం చేసింది
- వైసీపీ నిర్వాకంతో ఐదేళ్లలో 8.7 లక్షలనుంచి 4.5 లక్షలకు పడిపోయిన కనెక్షన్లు
- ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి నిధుల దుర్వినియోగం
- కొత్త విధానాలు అమలు చేసి ..కనెక్షన్లు పెంచుకోవాలి
- ఏపి స్టేట్ ఫైబర్ నెట్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం
- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి సీఎం ఆమోదం




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా 2014-19 మధ్య తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును గత ప్రభుత్వ సర్వనాశనం చేసిందని... దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తిస్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని... దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో 8.7 లక్షల కనెక్షన్‌లుండగా... వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.5 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనమని సీఎం వ్యాఖ్యానించారు.

**దొడ్డిదారిన వైసీపీ కార్యకర్తలకు కొలువులు:**

"నాడు కేవలం 130మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం. 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం. కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగాల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల వేలమందిని నియమించి... పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. ఫైబర్ నెట్‌లో సొంతవాళ్లను నియమించి పార్టీ కోసం పని చేయించుకున్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి... అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను...తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**10 ఏళ్లలో కేంద్రంనుంచి రూ.1,900 కోట్లు**

భారత్‌నెట్‌తో ఏపీ ఫైబర్ నెట్‌ను అనుసంధానించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ ఫైబర్ నెట్‌కు 2025నుండి 2035వరకు రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్ నెట్‌వర్క్‌ను లీనియర్ నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు మార్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 480 కొత్త గ్రామ పంచాయతీలకు రింగ్ ఆర్కిటెక్చర్‌తో కనెక్టివిటీ కల్పిస్తారు. ఇందుకోసం మొత్తం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**కనెక్షన్లు పెంచడంపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రస్థాయి పెట్టుబడి వ్యయం, నిర్వహణ వ్యయంపైనా సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించారు. 2014-19లో రూ.149కి ట్రిపుల్ ప్లే ద్వారా 150 ఛానెళ్లతో సేవలు అందించగా, 2019-24లో నెలవారీ చార్జీలను రూ.350కి పెంచడంతోపాటు నాణ్యతలేని ప్రసారాలు అందించడంవల్ల కనెక్షన్లు తగ్గినట్టు అధికారులు తెలిపారు. ఫైబర్ నెట్‌కు సెట్ టాప్ బాక్స్ సరఫరాదారుల ఎంపికను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త బాక్స్‌లను తీసుకున్న స్థానిక కేబుల్ ఆపరేటర్‌తో ఆదాయానికి సంబంధించిన విధానాన్ని పునః సమీక్షించాలని సూచించారు. దూర ప్రాంతాల్లో సెట్ టాప్ బాక్స్ సరఫరా కోసం ప్రైవేట్ సంస్థలను కూడా భాగస్వాములుగా తీసుకోవాలని అన్నారు.

వర్చువల్ క్లాస్ రూమ్ సేవలు పునరుద్ధరించండి

వర్చువల్ క్లాస్ రూమ్‌వంటి సేవలను తిరిగి ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఫైబర్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలన్నారు. స్థానిక కేబుల్ ఆపరేటర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీ ఫైబర్ నెట్, భారత్ నెట్ నెట్‌వర్క్ నిర్వహణ కోసం ఈపీసీ కాంట్రాక్టర్‌ను నియమించాలని నిర్దేశించారు. బీఎస్ఎన్ఎల్‌ను ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీగా నియమించాలని చెప్పారు. ఇది ఏబీపీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఏపీ ఫైబర్ నెట్ సామర్థ్యాన్ని వినియోగించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాబోయే కేబినెట్ సమావేశంలో సమర్పించాలని స్పష్టం చేశారు. జూన్ 2024 నుంచి జూన్ 2025 వరకు రూ.192.5 కోట్లు పెట్టుబడి వ్యయం కింద, రూ.66.76 కోట్లను నిర్వహణా వ్యయం కింద చెల్లింపులకు నిధులు విడుదల చేయగా, భారత్ నెట్ ఫేజ్ 2లో భాగంగా రూ.67.14 కోట్ల కేంద్ర నిధులు అందాల్సి ఉంది.

**12,946 పంచాయతీలకు ఫైబర్ నెట్**

గ్రామ పంచాయతీలను నెట్ అనుసంధానంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. 104 ప్రభుత్వ సంస్థలు- కార్యాలయాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 5 ప్యాకేజీల రూపంలో గృహాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు అందిస్తున్నారు. 21,000 కంటే ఎక్కువ సంస్థలు హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్‌ను పొందుతున్నాయి. 175 టెలికాం టవర్స్‌తో లింక్ చేశారు. దీనిని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 442 ఉద్యోగులు, అధికారులు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నారు.

**ఫైబర్ నెట్ విస్తరణలో దేశంలోనే టాప్**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ.మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ.మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ., తమిళనాడు 49,616 కి.మీ., గుజరాత్ 35,246 కి.మీ., తెలంగాణ 29,143 కి.మీ.మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

---

### తరువాతి తరాలకు

## నటిగా ఆమె స్ఫూర్తి

**బి సరోజాదేవి మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం**



అమరావతి (చైతన్యరథం): అలనాటి నటి బి సరోజాదేవి మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'సరోజాదేవి బెంగుళూరులో తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర విచారానికి గురయ్యాను. తెలుగు, తమిళ, కన్నడ భాషా చిత్రాలలో కథానాయకిగా ఆమె అనేక ప్రశంసలు అందుకున్నారు. మహానటులు ఎన్టీఆర్, ఏఎన్నార్‌తో కలిసి ఎన్నో చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

---

## తరతరాలకు స్ఫూర్తి బీ సరోజాదేవి

**- నందమూరి బాలకృష్ణ సంతాపం**

అమరావతి (చైతన్యరథం): దక్షిణ భారత సినీ పరిశ్రమలో ఒకనాడు ధ్రువతారగా వెలుగొందిన ప్రముఖ నటీమణి పద్మభూషణ్ బీ సరోజాదేవి పరమపదించారన్న వార్త అత్యంత బాధాకరం అని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విచారం వ్యక్తం చేశారు. అప్పట్లో తెలుగులో ఎన్టీఆర్‌తో, తమిళంలో ఎంజీఆర్‌తో, కన్నడంలో రాజ్ కుమార్‌తో ఏకకాలంలో హిట్ పెయిర్‌గా వెలుగొందిన ఘనత ఆమెదని కొనియాడారు. మా తండ్రి ఎన్టీఆర్ కాంబినేషన్లో 20 సంవత్సరాల కాలంలో దాదాపు 20 చిత్రాలలో హీరోయిన్‌గా నటించారు. ఎన్టీఆర్‌తో శ్రీరాముడి పక్కన సీతాదేవిగా, రావణాసురుడి ప్రక్కన మండోదరిగానూ నటించిన ప్రత్యేకత ఆమె సొంతం. బీ సరోజా దేవి మరణం భారతీయ చిత్ర పరిశ్రమకు, ముఖ్యంగా దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు తీవ్ర విచారకరమైన పరిణామం. వెండితెరపై, నిజజీవితంలో ఆమె చేసిన సేవలు రాబోయే తరాల తారలకు, చలనచిత్ర వర్గాల వారికి స్ఫూర్తినిస్తాయి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు బాలకృష్ణ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

---

## గ్రామీణ క్రీడాకారులకు మెరుగైన వేదిక..ఏపీఎల్

**- వేలంలో ఎంపికైన దుర్గేష్ నాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): క్రీడాంధ్రప్రదేశ్ దిశగా మరో అడుగు పడిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ - 4... గ్రామీణ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించే వేదికగా నిలిచిందన్నారు. విశాఖలో సోమవారం జరిగిన వేలంలో అమరావతి రాయల్స్ తరపున ఎంపికైన కోరుకొండ బుద్ధరాం దుర్గేష్ నాయుడికి అభినందనలు తెలిపారు. సింహాచలంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన నాయుడు కెరీర్ లో 4సెంచరీలు, 6 అర్థ సెంచరీలు సాధించి క్రికెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడని ప్రశంసించారు. నాయుడు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు.

## ముందు హెచ్చరికలు..

# వినకుంటే పెనాల్టీలే!

- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలపై సీఎం దిశానిర్దేశం
- నేరాల కట్టడికి అనుమానితులపై నిఘా పెట్టండి
- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- సాంకేతికత అందించడమే కాదు... అర్థమయ్యేలా చెప్పాలి
- ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికం
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు


అమరావతి (చైతన్య రథం): నేరాలు జరిగాక కట్టడి చేయడమే కాదు.. నేరానికి పాల్పడాలన్న ఆలోచనే రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగాక స్పందించడం కాదు.. ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ పనితీరుపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్, డేటా లేక్, డేటా అనుసంధానంవంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అనుమానితులను గుర్తించే ఫేషియల్ రికగ్నేషన్ వ్యవస్థ పని తీరుపై అధికారులు డెమో ఇచ్చారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "నేరగాళ్ల భరతం పట్టేందుకు టెక్నాలజీని వినియోగించుకోవడం మంచిదే. అయితే నేరం జరిగిన తర్వాత వారిని ట్రేస్ చేసి.. తర్వాత వారికి శిక్షలు పడేలా చేయడంతో పాటు.. అసలు నేరాలు జరగకుండానే చూడాలి. ముందుగానే అనుమానితులను గుర్తించాలి. వారి కదలికలను ట్రేస్ చేయాలి. వారు ఏతరహా నేరాలకు పాల్పడ్డారనే అంశాన్ని కూడా డేటా బేస్‌లో పెట్టుకోవాలి. వారి కదలికలను గుర్తించి అలెర్ట్ అయితే చాలావరకు నేరాలను కట్టడి చేయవచ్చు. రౌడీ షీటర్లు, క్రిమినల్స్‌కు వారి వారి నేరాలను బట్టి డేటాలో కలర్ కోడింగ్ ఇవ్వాలి. అలాగే కొన్ని ప్రమాదాలను ముందుగా గుర్తించగలిగితే.. వాటిని ముందుగానే నివారించవచ్చు. ఈమేరకు ఆర్టీజీఎస్ పని తీరు మెరుగుపడాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### హెచ్చరికలు ఫస్ట్... పెనాల్టీలు నెక్స్ట్

"రాష్ట్రంలోని అన్ని సీసీ కెమెరాలను అనుసంధానం చేయాలి. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ రద్దీ వంటిది జరగకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే చలానాలు విధించకుండా.. సిగ్నల్ జంప్ చేస్తున్న వాహనాల ఫొటోలను ముందుగా వారికి పంపాలి. అలా రెండు మూడుసార్లు చూసి.. వారిలో మార్పు రాకుంటే అప్పుడు చలానాలు విధించాలి. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెద్దపెద్ద చదువులు చదివిన వారు కూడా సైబర్ నేరాలకు బలవుతున్నారు. దర్యాప్తు సంస్థలు వస్తున్నాయని ఫేక్ కాల్స్ వస్తే భయపడిపోతున్నారు. అప్పులు చేసి మరీ కోట్లాది రూపాయలు ఇచ్చేస్తున్నారు. అలాగే ఓటీపీల ద్వారా జరిగే సైబర్ మోసాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని సీఎం వివరించారు.

### ఆర్టీజీఎస్ డేటానే అన్నింటికీ ప్రామాణికం

"వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలతో పాటు... మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. అన్నిరకాల సర్టిఫికెట్లు ఆన్ లైన్‌లో తీసుకోవడమే కాకుండా.. ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నాం. టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. అయితే ఇక్కడితో ఆగిపోకూడదు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడం ఎంత ముఖ్యమో.. వారికి అర్థమయ్యేలా చెప్పడం కూడా అంతే ముఖ్యం. వాటిని ఎలా ఉపయోగించాలో విడమరిచి చెప్పాలి. అవసరమైతే.. వాట్సాప్ గవర్నెన్స్ సేవలతో పాటు.. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం అందించే ఇతర సేవలను ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని వివరిస్తూ చిన్న చిన్న వీడియోలు చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకుంటున్న వారికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? ఎదురైతే వాటి వివరాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల పైనా.. నిరంతరం పని చేస్తూనే ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా అన్ని శాఖలకు చెందిన రికార్డులను డిజిటలైజ్ చేయాలి. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా కాకుండా.. డిజిటలైజేషన్.. డేటా సేకరణ, డేటా అప్డేషన్‌వంటి వాటి విషయాల్లో అన్ని శాఖలకు ఒకే రకమైన విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికంగా ఉండాలి. టెక్నాలజీపరంగా జరుగుతున్న మార్పులను.. అమలు చేయాల్సిన అంశాలను ఆయా శాఖల్లో వివరించేందుకు ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించే విధంగా ఆలోచన చేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.




### డ్రోన్ సిటీ అభివృద్ధిపై దృష్టి

"ఓర్వకల్లులో డ్రోన్ సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. డ్రోన్ సిటీకి ప్రముఖ కంపెనీలు.. బహుళ జాతి సంస్థలు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. డ్రోన్ సిటీలో ప్రభుత్వం ఇచ్చే వసతులను.. డ్రోన్ సిటీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించండి. డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా డిఫెన్స్ కంపెనీలను ఒప్పించగలిగితే.. ఎక్కువ పెట్టుబడులు వస్తాయి. అధికారులు ఆ దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది" అని సీఎం వివరించారు. సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

# ఇక 'స్వచ్ఛత' అవార్డులు!

- స్వచ్ఛాంధ్ర సాధనకు స్థానిక సంస్థల మధ్య పోటీ
- నెట్ జీరో వేస్ట్ లక్ష్యంగా సర్క్యులర్ ఎకానమీ
- సర్క్యులర్ ఎకానమీ కింద వచ్చే యూనిట్లకు ప్రోత్సాహకాలు
- స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): స్వచ్ఛ భారత్ అవార్డుల తరహాలోనే రాష్ట్రంలోనూ స్వచ్ఛత అవార్డులు అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర సాధనకు వీలుగా స్థానిక సంస్థల మధ్య బలమైన పోటీ ఉండేలా కార్యాచరణ ఉండాలని పేర్కొన్నారు. దీనికోసం ఓ స్వతంత్ర సంస్థతో మూల్యాంకనం చేయించాలని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంపై సీఎం సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛ భారత్‌లో అవార్డులు సాధించిన విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమహేంద్రవరం కార్పొరేషన్లలో ఈనెల 21న ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సీఎం సూచించారు. థీమ్‌ల వారీగా స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబరు 2నాటికి 17 కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పర్యావరణహిత చర్యల్లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేకుండా కార్యాచరణ అమలు చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. అయితే బయో డీగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు స్వయం సహాయ సంఘాల ద్వారా బ్యాగులను తయారు చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలను కూడా ప్లాస్టిక్ ఫ్రీగా తయారు చేసేలా ప్రణాళిక రూపొందించాలన్నారు.

### సర్క్యులర్ ఎకానమీతో నెట్ జీరో వేస్ట్ లక్ష్యంగా ప్రణాళికలు

సర్క్యులర్ ఎకానమీ ద్వారా రాష్ట్రంలో వ్యర్థాలు లేకుండా చూడటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. దీనికోసం ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించాలన్నారు. తిరుపతి, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, సత్యసాయి, గోదావరి జిల్లాల్లో సర్క్యులర్ ఎకానమీ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సర్క్యులర్ ఎకానమీకి అనుకూలమని కేంద్ర ప్రభుత్వం 11 రంగాలను గుర్తించిందని, దీనికి అదనంగా మరిన్ని అంశాలను జోడించాలని సీఎం స్పష్టం చేశారు. ఆయా రంగాలవారీగా ఎన్ని యూనిట్లను సర్క్యులర్ ఎకానమీకి జోడించే అవకాశముందో పరిశీలించాలని పేర్కొన్నారు. ఓ విధానం ప్రకారం ప్రోత్సాహకాలు ఇస్తే ఆయా యూనిట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్నారు. దీనిద్వారా వేస్ట్ టు వెల్త్ ఎకానమీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యర్థరహితంగా కుప్పం మున్సిపాలిటీలో మోడల్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని.. వ్యర్థాల సేకరణపై ఈ విధానాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను త్వరితగతిన తొలగించాలని సీఎం ఆదేశించారు. మరోవైపు స్వచ్ఛరథం కార్యక్రమం కింద ఘన వ్యర్థాలను సేకరించేందుకు గుంటూరులోని లాల్‌పురంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సీఎంకు తెలిపారు. ప్రతీ మండలంలోనూ దీనిని అమలు చేసే అవకాశముందని వివరించారు. ఇచ్చిన డ్రైవేస్టుకు బదులుగా ఏదోక ఉపయోగకరమైన వస్తువులు ఇస్తున్నామని వివరించారు. అయితే ఈ కార్యక్రమంలో వయబిలిటీ అంశాన్ని అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అటు ఎలక్ట్రానిక్ వ్యర్థాలకు సంబంధించిన నిర్వహణ కూడా సమర్థంగా చేయాలన్నారు. బయో మెడికల్ వ్యర్థాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రతీ రోజూ 600 మెట్రిక్ టన్నుల ఆక్వా వ్యర్థాలు వస్తున్నాయని, వీటిని కూడా సర్క్యులర్ ఎకానమీలో భాగం చేసేలా సంబంధిత యూనిట్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

---

# ఇది ఏపీకి ఏఐ వరం

- బిర్లా ఏఐ ప్లస్ క్యాంపస్ ప్రకటనపై చంద్రబాబు కృతజ్ఞతలు
- ఉన్నత విద్యపై సాహసోపేత అడుగులంటూ ప్రశంసలు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ ప్లస్ క్యాంపస్‌ను ప్రకటించడం ద్వారా భారతదేశంలో ఉన్నత విద్యను కొత్త పంథాలోకి తీసుకెళ్లడానికి సాహసోపేతమైన అడుగు వేసిన ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్, బిట్స్ ఛాన్సలర్ కుమార మంగళం బిర్లాకు కృతజ్ఞతలు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'ఈ రకమైన మొట్టమొదటి క్యాంపస్ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలకు ప్రపంచస్థాయి కేంద్రంగా ఉంటుంది. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, సైబర్-ఫిజికల్ సిస్టమ్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్‌లో అత్యాధునిక కార్యక్రమాలు, ఆచరణాత్మక పరిశ్రమ ఇంటర్న్‌షిప్‌లతో అంతర్జాతీయస్థాయి డైనమిక్, గ్లోబల్ మోడల్ విద్యను అందిస్తుంది. భారతదేశంలోని మేధోశక్తి సంపద ఇక్కడ రూపుదిద్దుకుంటుంది. మన కాలంలోని పరివర్తన సాంకేతికతల యొక్క మొత్తం స్పెక్ట్రంకు ఇక్కడ ప్రాప్యత సమకూరుతుంది. ఈ క్యాంపస్ భారతదేశానికి మాత్రమే కాకుండా, ప్రపంచానికి నాయకులను అందించగలుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ ఏఐ ఆవిష్కరణ, ఏఐ ఆధారిత విద్యా విప్లవానికి నాడీ కేంద్రంగా మార్చగలదని బలంగా నమ్ముతున్నాను' అని సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం


# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

- రాజరికపు పోకడలకు దూరం
- నిరాడంబరత, ముక్కుసూటితనం ఆయన ప్రత్యేకత
- పైరవీలకు ఆమడదూరం

అమరావతి (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి దక్కింది. మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నియమించారు. గోవా గవర్నర్‌గా టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితులయ్యారు. హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హర్యానా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది.

రాష్ట్ర రాజకీయాల్లో సూపర్ క్లీన్ ఇమేజ్ ఉన్న నేత అశోక్ గజపతిరాజు. విజయనగర రాచరిక వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ సిసలైన ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా టీడీపీ శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంబోధిస్తుంటాయి.

అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ



దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు.

జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. టీడీపీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో టీడీపీ తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ చైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**ముక్కుసూటితనం..**

పైరవీలనే పదం ఆయన నిఘంటువులో కనిపించదు. తప్పు చేసిన వారు తనవారైనా సమర్థించే ప్రసక్తే లేదు. ముక్కుసూటితనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన బాణీ మార్చుకోవటానికి ఇష్టపడలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు.

**విమర్శలు శాస్త్రీయంగా..**

పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ప్రస్తుత రాజకీయ నాయకులు పొరపాటు నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆయన విమర్శించే తీరు శాస్త్రీయంగా ఉంటుంది. తనపై వచ్చే విమర్శలను కూడా హుందాగా స్వీకరించి సరిదిద్దుకోవడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం.

# మరోసారి దేశానికి సేవచేసే అవకాశం

## సీఎం చంద్రబాబు కృషి వల్లే అత్యున్నత పదవి - గవర్నర్‌గా నియామకంపై అశోక్ గజపతి రాజు హర్షం

విజయనగరం (చైతన్యరథం): అవకాశాల కోసం తానెప్పుడు పరుగులు తీయలేదని, వచ్చినప్పుడు మాత్రం బాధ్యతగా స్వీకరించానని గోవా గవర్నర్‌గా నియమితులైన టీడీపీ సీనియర్ నాయకుడు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. విజయనగరంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గోవా గవర్నర్‌గా తనను నియమించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు కృషి, ఆయన సిఫారసుతోనే తనకు ఈ అత్యున్నత పదవి దక్కిందని భావిస్తున్నట్టు చెప్పారు. మరోసారి దేశానికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందని గజపతి రాజు తెలిపారు.

అవకాశం రావడం ఒక చిన్న విషయమేనన్న ఆయన.. దాని ద్వారా ఎంత మేరకు సేవ చేశామన్నది మాత్రం పెద్ద విషయమని గజపతి రాజు తెలిపారు. గోవాతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. గోవా ముఖ్యమంత్రిగా, కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన దివంగత మనోహర్ పారికర్‌తో తనకు స్నేహం ఉండన్నారు. కేంద్రంలో ఒకే సారి మంత్రులుగా తాము పనిచేశామన్నారు. ఆయనకు చేసిన సూచనల మేరకు కోరుకొండ సైనిక్ స్కూల్‌లో బాలికలకు ప్రవేశం కల్పించారని చెప్పారు.

ఓటమితో ఎవరూ నిరుత్సాహ పడనవసరం లేదని గజపతి రాజు చెప్పారు. దీని నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. గోవా అనేక సంస్కృతులకు ఆలవాలని పేర్కొన్నారు. దేశంలో అత్యుత్తమ పర్యాటక రాష్ట్రంగా కూడా ఉందన్నారు. చంద్రబాబు తనను సిఫారసు చేయడం పట్ల సంతోషంగా ఉందన్న ఆయన.. గోవా ప్రజలకు సేవ చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

## విలువలు, విశ్వసనీయతకు మరోపేరు


**- అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవిపై మంత్రి ఫరూక్ హర్షం**

అమరావతి (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా టీడీపీ సీనియర్ నాయకుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నియామకంపై రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ హర్షం వ్యక్తం చేశారు. కులమతాలకు, రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేసిన వ్యక్తి అశోక్ గజపతిరాజు అని కొనియాడారు. నాలుగు దశాబ్దాల తెలుగుదేశం పార్టీ ప్రయాణంలో అశోక్ గజపతిరాజుతో కలిసి సహచర రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా, పార్టీ పొలిట్‌బ్యూరోలో కూడా కలిసి పనిచేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు.

రాజకీయాలలో గర్వం లేకుండా, హుందాతనంగా, విలువలతో ముందుకు సాగిన అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి రావడానికి కృషిచేసిన సీఎం చంద్రబాబుకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. వివాదరహితుడుగా, విలువలు, విశ్వసనీయతతో ప్రజాసేవ చేసిన అశోక్ గజపతిరాజును గత జగన్ ప్రభుత్వం వెంటబడి వేధించి, ఎన్నో అవమానాలకు గురి చేసినప్పటికీ వాటన్నింటినీ తట్టుకొని, ప్రజల ఆశీస్సులతో సగర్వంగా నిలబడ్డారన్నారు.

## రాష్ట్రానికి గర్వకారణం

**- సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు**



అమరావతి (చైతన్య రథం): గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టుపెడుతూ.. 'గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణం. గవర్నర్‌గా అశోక్ గజపతిరాజును నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. అశోక్ గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలన్నది నా ఆకాంక్ష' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## గవర్నర్ పదవికే వన్నె తెస్తారు

**- అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజుకి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయనను గవర్నర్‌గా నియమించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజతలు తెలియజేశారు. అశోక్ గజపతిరాజుకు ఉన్న నీతి, నిజాయితీ, నిబద్ధత, అంకితభావం, ప్రజల కోసం పరితపించే గుణం గవర్నర్ పదవికి మరింత గౌరవం తెచ్చిపెడతాయని లోకేష్ ట్వీట్ చేశారు.

## పదవికే గౌరవం తెస్తారు

**- అశోక్ గజపతిరాజుకు మంత్రి అచ్చెన్నాయుడి శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలందించిన సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సుదీర్ఘ రాజకీయ అనుభవం, పాలనాపరమైన పరిజ్ఞానం గోవా రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ బాధ్యతలు వారికి అప్పగించినాసరే తన వంతు సమర్థవంతమైన కృషి చేస్తూ, ఆ పదవికే వన్నె తెచ్చే నాయకుడు అశోక్ గజపతిరాజు అన్నారు. గవర్నర్‌గా సరికొత్త బాధ్యతలు చేపట్టబోతున్న అశోక్ గజపతి రాజుకి హార్దిక అభినందనలు తెలియజేస్తున్నాను. వారికి ఆ భగవంతుడు సంపూర్ణ సహకారం అందించాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## మచ్చలేని నాయకుడు అశోక్ గజపతిరాజు

**- గవర్నర్‌గా నియామకంపై సోమిరెడ్డి అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): విజయనగర రాజకుటుంబ వారసుడు, నిజాయితీపరుడు, క్రమశిక్షణ తప్పని నాయకుడు పూసపాటి అశోక్ గజపతిరాజుని గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయనను గవర్నర్‌గా నియమించినందుకు ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తరతరాలుగా ఎన్నో విద్యా సంస్థలు స్థాపించి, సేవా కార్యక్రమాలు చేస్తూ మచ్చలేని కుటుంబం అశోక్ గజపతిరాజుదని సోమిరెడ్డి అన్నారు.

చైతన్యరథం

# మంగళగిరి రోడ్లపై వంద రోజుల ఛాలెంజ్

- గుంతలు లేని రోడ్ల నియోజకవర్గంగా తీర్చి దిద్దాలి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- చెత్త తరలింపు, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు ఆధునాతన వాహనాలు
- ఉండవల్లి నివాసంలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి అభివృద్ధిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మంగళగిరిలో రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఛాలెంజ్‌గా తీసుకుని వందరోజుల్లో ఈ దిశగా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మంగళగిరిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. స్వచ్ఛతలో మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటీఎంసీ)ను నెం. 1గా తీర్చిదిద్దేలా సుమారు రూ. 4. 40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను మంత్రి నారా లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారులపై గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ. 1. 91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్ వాహనాలు రాష్ట్రంలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయి. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ. 1. 48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ. 1. 2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి.




ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరిని గుంతలు లేని రోడ్ల నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్‌ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నెం. 1 తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీం బాషా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాన్, మంగళగిరి మండల టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకట్, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడేపల్లి రూరల్ టీడీపీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఈ రాము, తదితరులు పాల్గొన్నారు.











చైతన్యరథం

# రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు







- ❑ లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి
- ❑ నీట్, జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకర్లకు మంత్రి లోకేష్ అభినందనలు
- ❑ మంత్రిని కలిసిన నీట్ యూజీ 19వ ర్యాంకర్ కార్తీక్ రామ్ కిరీటి, జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకర్లు
- ❑ మంగళగిరి శాలువాతో సత్కరించిన మంత్రి లోకేష్



ఉండవల్లి (చైతన్యరథం): దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో ఓపెన్ కేటగిరీలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన రాజమహేంద్రవరానికి చెందిన డి.కార్తీక్ రామ్ కిరీటి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను సోమవారం కలిశారు. కార్తీక్ రామ్‌తో పాటు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 113వ ర్యాంక్, ఈడబ్ల్యుఎస్ విభాగంలో 8వ ర్యాంక్ సాధించిన పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 311వ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 2వ ర్యాంక్ సాధించిన రాజమహేంద్రవరానికి చెందిన కంచుమర్తి ప్రణీత్ కూడా మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో కలిసి ఆయా విద్యార్థులు మంత్రిని కలిశారు. తమ ప్రతిభతో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు. మంగళగిరి శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. చిన్న చిన్న విషయాలకే నేటితరం విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, లైఫ్ అంటేనే ఛాలెంజ్ అని, దీనిని స్వీకరించాలని, అధైర్యపడకూడదని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర భవిష్యత్ మీరేనని, ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని, కలల సాధనకు నిరంతరం శ్రమించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

## బీ సరోజాదేవి మృతిపై మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): ప్రముఖ నటి బి.సరోజాదేవి మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో 200కు పైగా చిత్రాల్లో నటించిన ఆమె.. స్వర్గీయ ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీర్ వంటి దిగ్గజ నటులతో నటించి ప్రేక్షకులను మెప్పించారని కొనియాడారు. అనేక పురస్కారాలు అందుకున్నారన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదంపై మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి**

**- 9 మంది మృతి తీవ్రంగా కలిచివేసిందని విచారం**

అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో రైల్వేకోడూరు శెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన 9 మంది కూలీలు దుర్మరణం పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మామిడికాయల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తాపడటంతో కూలీలు మృతిచెందడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాల్సిందిగా ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాంటూ, మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## టెక్ రాజధానిగా అమరావతి అభివృద్ధిలో మైలురాయి

**- బిట్స్ ఏఐ ప్లస్ క్యాంపస్‌పై మంత్రి లోకేష్ హర్షం**

**- ఆదిత్య బిర్లాకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి**

అమరావతి (చైతన్యరథం): అమరావతితో అత్యంత అధునాతన 'ఏఐ ప్లస్ క్యాంపస్' ఏర్పాటు చేయనున్నట్లు బిట్స్ (బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విశ్వవిద్యాలయ ఛాన్సలర్, ప్రఖ్యాత ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార మంగళం బిర్లా ప్రకటించటంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధిలో ఇదో పెద్ద ముందడుగుగా అభివర్ణించారు.

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ప్రత్యేక క్యాంపస్.. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌పై దృష్టిపెడుతుందన్నారు. ప్రపంచ భాగస్వాములతో కలిసి డైనమిక్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్‌తో అధునాతన సాంకేతికతల్లో అద్భుత నైపుణ్యంతో కూడిన వర్క్‌ఫోర్స్‌ను రూపొందిస్తుందన్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటు కోసం 7 వేల మంది విద్యార్థులకు సరిపడా డిజిటల్ ఫస్ట్ గ్రీన్ బిల్డింగ్‌ను నిర్మిస్తామని బిర్లా ప్రకటించడం సంతోషకరమన్నారు. రూ.2000 కోట్లకు పైగా పెట్టుబడితో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి క్యాంపస్‌ను తీర్చిదిద్దుతామనినటం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దేశ టెక్ రాజధానిగా ఆవిర్భంచనున్న అమరావతిలో అత్యంత అధునాతన టెక్ క్యాంపస్ ఏర్పాటుకు బిర్లా ముందుకురావటంపై మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## దేవి ధామ్ సిల్వర్ షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ గవర్నర్‌పేటలోని ఎఫ్ఎమ్ ప్లాజాలో మంగళగిరికి చెందిన వ్యాపారవేత్త చల్లా నాగరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన దేవి ధామ్ సిల్వర్ షోరూమ్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గవర్నర్‌పేటకు చేరుకున్న మంత్రి లోకేష్ కు షోరూమ్ నిర్వాహకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం దేవి ధామ్ సిల్వర్ షోరూమ్‌ను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌ను షోరూమ్ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌ను మంత్రి సందర్శించారు. అందరితో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన
- రప్పా రప్పా నరుకుతామనే వైసీపీ నేతలకు ప్రజా జీవితంలో ఉండే అర్హత లేదు
- జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేసేందుకు సిద్ధంగా ప్రజలు
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



ముమ్మిడివరం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన స్పందన వస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు అందిన సంక్షేమం, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకునేందుకే ఇంటింటికీ వెళుతున్నామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో దాడులు దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేశారు. జగన్ రెడ్డి అరాచక పాలన చూసి ప్రజలంతా మూకుమ్మడిగా గతంలో ఎప్పుడూ లేని విధంగా కూటమికి అఖండ మెజారిటీ కట్టబెట్టారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జగన్ రెడ్డి రాష్ట్ర ఆస్తులు అమ్మి, భూములు తాకట్టు పెట్టి రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. రోడ్ల నిర్మాణాన్ని, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారు. సమస్యలు చెప్పుకోవడానికి కూడా దిక్కు లేని పరిస్థితి కల్పించారు. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల కిలోమీటర్ల మేర రోడ్లు వేశాం. తల్లికి వందనం ద్వారా పిల్లలు చదువులకు దూరం కాకుండా చర్యలు తీసుకున్నాం. విద్యకు ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా రాష్ట్రాన్ని భవిష్యత్తులో నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజల ఆస్తుల్ని కొట్టేసేందుకు జగన్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ చట్టం రద్దు చేశాం. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసేలా జగన్ రెడ్డి తీసుకొచ్చిన 217 జీవోను రద్దు చేశాం. ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. ఆటో డ్రైవర్లు నష్టపోకుండా ఆర్థిక సాయం అందిస్తాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చేమొత్తంతో కలిపి ప్రతి రైతుకి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నాం. జగన్ రెడ్డి పాలనలో తరిమేసిన పెట్టుబడులు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. ప్రజలకు జవాబు దారీగా ఉండటం మా విధానం. విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. మత్స్యకారుల ఆదాయం పెంపు కోసం చర్యలు తీసుకుంటున్నాం. ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుతో సంప్రదాయ వృత్తులపై ఆధార పడిన వారి ఆదాయం పెంచేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ఎంఎస్ఎంఈ రంగంలో మరిన్ని పెట్టుబడులు సాధించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇంటికో పారిశ్రామికవేత్త తయారుకావాలనేది మా నినాదం, పేదరికం లేని సమాజం లక్ష్యంగా పీ 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక జగన్ రెడ్డి కులాలు, మతాల పేరుతో కుట్రలు చేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు తమ కుట్రలతో ప్రజల్ని చంపుతున్నారు. కార్లతో తొక్కించినా అడిగేవాళ్ళు ఉండరు అనుకుంటున్నారా? మహిళల్ని బూతులు తిడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. వైసీపీ నాయకుడు పేర్ని నాని.. రప్పా రప్పా నరకాలని అంటున్నాడు. ఇలాంటి వాళ్ళకు ప్రజాజీవితంలో ఉండే అర్హత లేదు. వైసీపీ నేతలు వారి కార్యాలయానికి టూ లెట్ బోర్డు పెట్టుకోవడం తథ్యం. కూటమి పాలనలో ఎంతో సంతోషంగా ఉన్న ప్రజలు జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# కొవ్వెక్కి మాట్లాడుతున్న పేర్ని నాని

- చంద్రబాబు వయసుపై కారుకూతలు
- ఆయనతో పాటు జగన్, పేర్ని నడవగలరా, కొండలు ఎక్కగలరా
- నీ వయసైందనే గత ఎన్నికల్లో పోటీ చెయ్యలేదా
- విలువలు లేని నీచపు మాటలతో రోడ్డున పడుతున్న రాజకీయాలు
- పేర్ని నాని వెంటనే వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలి
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ నాయకుడు పేర్ని నాని వ్యాఖ్యలు వెనుక లోతైన కుట్ర దాగి ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. టీడీపీని రెచగొట్టి కొడాలి నాని, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయిస్తే తన కొడుకుకి కృష్ణా జిల్లా సామ్రాజ్యాన్ని అప్పగించాలని పేర్ని నాని పన్నిన పన్నాగమే ఇందంతా అని దుయ్యబట్టారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ విలువలు లేని రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పేర్ని నాని వాడిన భాష సరైనది కాదని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రావడంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడిన పడ్డాయి. కానీ వైసీపీ, జగన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలు, చర్యల కారణంగా రాజకీయాలు రోడ్డున పడుతున్నాయి. పాత సినిమాల్లో విలన్ రాజనాల కుట్రలు, కుతంత్రాలు ఎలా ఉండేవో నేడు జగన్ రెడ్డి కుట్రలు అలా ఉంటున్నాయి. రాజకీయాల్లో విలువలు లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి పేర్ని నాని వాడే భాష ఏంటి? ప్రజలు ఛీ కొట్టినా ఇంకా సిగ్గు రాలేదా? ఒకప్పుడు ఇలా మాట్లాడే వల్లభనేని వంశీ జైలుకు పోయి ఊచలు లెక్కపెట్టి బతుకు జీవుడా అంటూ బెయిల్‌పై బయటకి వచ్చాడు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఏ స్క్రిప్టు ఇస్తే ఆ పార్టీ నేతలు అది చదివేవారు. అందుకు నిరాకరించిన మాగుంట శ్రీనివాసులు రెడ్డిని జగన్ పక్కకి నెట్టేశాడు. ఇవాల్టికి కూడా పేర్ని నానిలాంటి వారు జగన్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్టును చదివేస్తూ ఘోరంగా మాట్లాడుతున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చంద్రబాబుతో సమానంగా నడవగలరా?

చంద్రబాబుకి 76 ఏళ్లు అంటూ కొవ్వుపట్టి పేర్ని నాని అవహేళనగా మాట్లాడాడు. ఆయనతో పాటు రామతీర్థం, అలిపిరి కొండ ఎక్కగలవా? అలిపిరి బాంబ్ బ్లాస్ట్‌లో చావును చూసి తిరిగొచ్చి హీరోగా నిలిబడిన వ్యక్తి చంద్రబాబు. మీ రౌడీ రాజ్యంలోనే అనపర్తిలో పోలీసులు నిలువరిస్తే 7 కి.మీ నడిచిన చరిత్ర చంద్రబాబుది. నాడు ఆయనతో పాటు పోలీసులు కూడా నడవలేకపోయారు. చంద్రబాబు పేరు చెబితేనే వణుకు వచ్చే వ్యక్తి పేర్ని నాని. 40 ఏళ్ళు రాగానే నా పని అయిపోయింది.. నా కొడుకును ఎన్నికల్లో నిలబెడతానని తప్పించుకున్న పేర్ని నానికి చంద్రబాబు వయసు గురించి మాట్లాడే అర్హత ఉందా. సబ్జెక్ట్ పరంగా, విజన్ పరంగా ఎలా చూసుకున్నా చంద్రబాబు పక్కన జగన్ రెడ్డి ఒక్క నిమిషం కూడా కూర్చోలేడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఒరే..తురే అంటావా? నోరు అదుపులో పెట్టుకో అని పేర్ని నానిని సోమిరెడ్డి హెచ్చరించారు.

### రప్పా రప్పా అంటూ సినిమా తీయండి...

నాడు వల్లభనేని వంశీ, కొడాలి నాని.. నేడు పేర్ని నాని, ప్రసన్న కుమార్ రెడ్డి.. వీళ్లకు అసలు ఏమైంది? రాష్ట్రాన్ని అరాచకరాజ్యంగా మార్చాలని వైసీపీ చూస్తోంది. గంగమ్మ తిరునాళ్ళలో పొట్టేలు తలలు నరికినట్లు రప్పా రప్పా నరకుతాం అని ప్లకార్డులు ప్రదర్శిస్తే తప్పేంటని జగన్ రెడ్డి మాట్లాడాడు. వైసీపీ ఆలోచనలు చెప్పేందుకు రప్పా రప్పా అని బూతుల డైరెక్టర్ రాంగోపాల్ వర్మచేత సినిమా తీయించండి. రాజకీయాల్లో పేర్ని నాని లాంటి వారిని చూసి రాజకీయాల్లో ఉన్నామని చెప్పుకోవడానికే మాలాంటి వాళ్లం సిగ్గుపడాల్సి వస్తోంది. రాజకీయ నాయకులు అంటేనే ప్రజలకు దురభిప్రాయాన్ని ఏర్పడేలా వైసీపీ చేసింది. రాష్ట్రం నుంచి ఎంతోమంది మహానేతలు రాష్ట్రపతి, ప్రధానులు అయ్యారు. అలాంటి రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిలాంటి రాజకీయ ఉన్మాదులను చూస్తుంటే నవ్వాలో ఏడవాలో తెలయడం లేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ అంతపెద్ద హీరోలు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడికి పోయి దాక్కున్నారని సోమిరెడ్డి ప్రశ్నించారు.

### సాక్షిలో రోత రాతలు

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. ప్రజాసేవలోకి వచ్చాక ప్రజలకు ఏ విధంగా మంచి చేయాలి, సేవ చేయాలనే తపన ఉండాలి. కానీ నేడు సాక్షి పత్రికను చదువుతుంటే రాష్ట్రం నాశనం అయిపోవాలి, తిరిగి వైసీపీ చేతుల్లోకి రాష్ట్రం రావాలి, మరలా వైసీపీ నాయకుల కాళ్ల కింద నలిగిపోవాలి అనే విధంగా అందులో రాతలు ఉంటున్నాయి. వైసీపీ నేతలు ప్రత్యర్థిపార్టీ నేతల కుటుంబాలపై నీచపు మాటల దాడి చేస్తుంటారు. మా తల్లిదండ్రులను కాకాణి గోవర్ధన్ రెడ్డి, చంద్రబాబు కుటుంబాన్ని వల్లభనేని వంశీ దూషించారు. ఇప్పుడు పేర్ని నానితో మాట్లాడిస్తున్నారు. ఇటువంటి వ్యక్తులను పార్టీలో పెట్టుకొని రాజకీయాలను, వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి. వెంటనే ఈ విషయంలో జగన్ రెడ్డి కలగజేసుకొని పేర్ని నాని చేత క్షమాపణలు చెప్పకపోతే వైసీపీ అనే పార్టీ తుడుచుపెట్టుకుపోతుంది. పద్ధతిగా ఉండి క్షమాపణలు చెప్పండి. పేర్ని నాని వాడిన ప్రతి మాట జగన్ రెడ్డి నోటినుంచి వచ్చినట్లే అని ప్రజలు భావిస్తున్నారని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

### దేశ ప్రధానికే ఆదర్శంగా చంద్రబాబు

చంద్రబాబు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. పక్క రాష్ట్రాలు చంద్రబాబు విజన్‌ను చూసి నేర్చుకుంటున్నాయి. సాక్షాత్తు దేశ ప్రధానే గతంలో చంద్రబాబు చేస్తున్న ఐటీ అభివృద్ధిని చూసి నేను గుజరాత్‌లో అమలు చేశాను అని చెప్పారు. జగన్ రెడ్డి ఏమి చేశాడో ఒక్కటి చెప్పండి. ఏదైనా ఉందా అంటే బాబాయిని చంపడం, తల్లి, చెల్లిని గెంటేయడం, తండ్రిని చంపిన వారిని అరెస్ట్ చేయండని మరో చెల్లిని కోర్టుల చుట్టూ తిప్పడం. ఇటువంటి రక్త చరిత్ర ఉన్నవ్యక్తి దేశంలో ముఖ్యమంత్రిగా చేసిన వారిలో జగన్ రెడ్డి తప్పించి మరెవ్వరూ లేరు.

### తప్పు చేస్తే శిక్ష తప్పదు

చట్టం తనపని తాను రాజ్యాంగబద్ధంగా చేసుకుంటుంది. కూటమి పాలనలో ఎటువంటి రాజకీయ కక్షలకు స్థానం లేదు. రాజకీయ ప్రత్యర్థులను వేధించి అరెస్ట్ చేయించే నీచ మనస్తత్వం సీఎం చంద్రబాబుకు లేదు. తప్పు చేసిన వారిని ఏ స్థాయిలో ఉన్నా చట్టం ముందు నిలబెడుతున్నాం. వారు శిక్ష అనుభవించడం తప్పదు. వైసీపీ నాయకులు వారంతట వారే రోచ్చగుంటలో దిగి ఏదిపడితే అది మాట్లాడుతూ జైలుకు పోయే పరిస్థితిని తెచ్చుకుంటున్నారు. ఒక మనిషిని నిన్ను చంపేస్తే దిక్కెవరు అనడం సెక్షన్ 307 కిందకు వచ్చినప్పుడు.. రాత్రి లేపేసి పగలు వెళ్లి పరామర్శించండి అని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు 307 సెక్షన్ కింద రాదా? ఇప్పుడు పేర్ని నానిని వదిలేస్తే అదే బాటలో మిగిలిన వైసీపీ నాయకులు కూడా మాట్లాడుతారు. గతంలో నేర రాజకీయాలంటే మనకు బీహార్ గుర్తుకువచ్చేది. అంతకుమించి చెడ్డ పేరు మన రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ ప్రయత్నిస్తోంది. మద్యం కుంభకోణంలో రోజురోజు బయటకు వస్తున్న వాస్తవాలను చూస్తుంటే నేర సామ్రాజ్యంలాంటి ఒక సినిమాను చూస్తున్నట్లుగా ఉందని సోమిరెడ్డి అన్నారు.

# దేగ కన్నుతో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**- ప్రభుత్వం, హెూమ్ శాఖ, ఈగల్ టీమ్ సమష్టి సత్ఫలితాలు**
**- నాడు గంజాయి హబ్‌గా పేరొందిన ఉత్తరాంధ్ర ఏజెన్సీ**
**- నేడు అరకు కాఫీ బ్రాండ్‌గా ప్రాచుర్యం**
**- హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఆయన సూచనలు, సలహాల మేరకు దేగ కన్నుతో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపి గత ఏడాది కాలంలో మంచి ఫలితాలను సాధించామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ప్రభుత్వం, హెూం శాఖ, ఈగల్ టీమ్ సమష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రం నుండి గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే ఒక యజ్ఞాన్ని ప్రారంభించామన్నారు. ఇందులో బాగంగా విద్య, వైద్య, ఎక్సైజ్, గిరిజన సంక్షేమం, హెూం శాఖల మంత్రులతో ప్రభుత్వం ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ సూచనల మేరకు అమరావతి హెడ్‌క్వార్టర్‌గా పాటు రాజమహేంద్రవరం, విశాఖపట్నం కేంద్రాలుగా ఈగల్ టాస్కుఫోర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా 26 జిల్లాల్లో ఈగల్ సెల్స్‌ను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో చెక్ పోస్టులు, సీసీ కెమేరాలు పెట్టి గంజాయి సాగును, రవాణాను నియంత్రిస్తున్నామన్నారు. గత ఏడాది కాలంలో దాదాపు 831 కేసులను నమోదు చేసి 2,114 మందిని అరెస్టు చేయడమే కాకుండా 23,770 కేజీల గంజాయిని, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను సీజ్ చేశామన్నారు. 293




వాహనాలను కూడా సీజ్ చేశామన్నారు. గంజాయి సాగును ప్రోత్సహించే మూల విరాట్‌లపై దృష్టి సారించడమే కాకుండా వారి ఆర్థిక లావాదేవీల ఆధారంగా ఏడుగురికి చెందిన రూ.7.75 కోట్ల ఆస్తులను కూడా సీజ్ చేశామని ఆమె తెలిపారు. ఆపరేషన్ గరుడలో భాగంగా దాదాపు 100 జాయింట్ టీమ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులపై దాడులు నిర్వహించి డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ యాక్టు-1940ని ఉల్లంఘిస్తున్నట్లుగా 150 షాపులను గుర్తించి సీజ్ చేశామని తెలిపారు.

### ఏజెన్సీలో సాగు నియంత్రణ

గతంలో గంజాయి, డ్రగ్స్‌కు హబ్ గా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని పక్క రాష్ట్రాల డిజిపిలు విమర్శించే వారన్నారు. అయితే ఇప్పుడు రాష్ట్రంలో అటు వంటి పరిస్థితులు లేవని, గంజాయి హబ్‌గా పేరొందిన ఉత్తరాంధ్ర ఏజన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు నేడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మంచి పేరు పొందాయన్నారు. ప్రపంచంలోని పలు దేశాలతో పాటు పార్లమెంట్‌లో కూడా అరకు కాఫీ అవుట్ లెట్స్‌ను పెట్టి ఎంతగానో ప్రమోట్ చేయడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. అదే సమయంలో ఈగల్ టాస్క్ ఫోర్స్, ఈగల్ సెల్స్ ద్వారా 325 హాట్ స్పాట్ గ్రామాల్లో గంజాయి సాగును నియంత్రించడమే కాకుండా, గిరిజనుల జీవనోపాధికై ప్రత్యామ్నాయ పంటల సాగుకై గత ఏడాది కాలంలో దాదాపు 40 లక్షల మొక్కలను పంపిణీ చేస్తూ తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది 2 కోట్ల మేర మొక్కలను పంపిణీ చేసే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. అల్లూరి జిల్లాలో 94.77 ఎకరాల్లో గంజాయి సాగును రూపుమాపి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు మొక్కలను పంపిణీ చేశామన్నారు. దాదాపు 8,200 అవగాహన శిబిరాలను నిర్వహించి గంజాయి సాగు వల్ల సంభవించే పరిణామాలు, ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న కఠిన చర్యలను అమాయకులైన గిరిజనులకు వివరించామని ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో దాదాపు 40 వేలకు పైగా ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నట్లు హెూంమంత్రి అనిత చెప్పారు.

ఈగల్ ఐజి రవికృష్ణ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఇప్పటికి వరకూ సాధించిన ప్రగతిని వివరించారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో భవిష్యత్తులో వ్యూహాత్మంగా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణా చర్యల్లో భాగంగా డేటా సెంటర్ ఏర్పాటుతో పాటు మాదకద్రవ్యాల నెట్ వర్క్‌ను ఆధునిక సాంకేతికత సహాయంతో ఛేదించేందుకు చర్యలు తీసుకోనున్నామన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగించే నేరస్తుల ఆర్థిక వ్యవహారాలపై దర్యాపు చేయడంతో పాటు పీఐటీఎన్‌డీపీఎస్ చట్టాన్ని పటిష్టంగా అమలు పరుస్తామన్నారు. పరివర్తన చెందిన నేరస్తులకు పునరావాసం కల్పిస్తామని, ఈగల్ క్లబ్స్ ద్వారా "డ్రగ్స్ ఒద్దు బ్రదర్" అంటూ డ్రగ్స్ వల్ల ఎదురయ్యే దుష్ఫలితాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

# ప్రజల్ని భయపెట్టేలా పేర్ని వ్యాఖ్యలు

**- బందిపోట్లు, రౌడీలు, బ్లేడ్‌బ్యాచ్‌కి వైసీపీ నేతలకు తేడాలేదు**
**- యువకుల కంటే పదిరెట్లు ఎక్కువ కష్టపడుతున్న సీఎం చంద్రబాబు**
**- ఆయనతో పోటీపడి పనిచేయగలరా**
**- పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమారరాజా**

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చేసిన తప్పులు, అవినీతి, దుర్మార్గాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాయలలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుమార రాజా మాట్లాడుతూ ప్రజల దృష్టి మళ్లించేందుకే వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, బూతు పురాణాలు వల్లెవేస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణాజిల్లాలో పామర్రు ప్రశాంతమైన నియోజకవర్గం. అన్న ఎన్టీరామారావు నడయాడిన చోటు. అందరికీ కూడు, గుడ్డ, నీడ ఇవ్వాలన్న పవిత్ర ఆశయంతో ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అలాంటి వ్యక్తి జన్మించిన నిమ్మకూరు ఉన్న ప్రాంతం మా నియోజకవర్గం. మా నియోజకవర్గంలో 80 శాతానికి పైగా రైతాంగం ఉన్నారు. కులాలు, మతాలు, వర్గాల మధ్య విద్వేషాలతో సంబంధం లేకుండా అన్నదమ్ముల్లాగ కలిసి మెలిసి ఉండే ప్రశాంతమైన మా పామర్రులో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నేత పేర్ని నాని కుట్రలకు తెరతీశారు. గత ప్రభుత్వంలో ఓట్ల కోసం దొంగ పట్టాలిచ్చి ప్రజల్ని పేర్ని మోసం చేశారు. రేషన్ బియ్యం బొక్కిన గజదొంగ. వీటన్నింటితోపాటు ఇటీవల ఉచ్ఛనీచాలు మరచి మాట్లాడాడు. పేర్ని నాని తీరు రాష్ట్ర ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసే విధంగా ఉంది. విషం చిమ్మే విపక్ష నేత జగన్. చంబల్ లోయలోని బందిపోట్లకు, రామాంతపురం రౌడీలకు, కంజర్‌కట్టు కిరాతకులకు, బెజవాడ బ్లేడ్ బ్యాచ్‌కి వైసీపీ నాయకులకు తేడాలేదు. వైసీపీ సమావేశంలో పేర్ని నాని మాట్లాడుతూ మనకు అడ్డొచ్చేవారిని రాత్రిపూట నరికేసి చీకట్లో పనికానిచ్చేద్దాం, ఉదయాన్నే



ప్రజాప్రవంతిలో కలిసి వెళ్లి పరామర్శిద్దాం అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఇది బందిపోట్లు, బ్లేడ్ బ్యాచ్ లు చేసే పని. పేర్ని వ్యాఖ్యలతో పామర్రు నియోజకవర్గ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పేర్ని నాని చేసిన వ్యాఖ్యల వీడియో బయట పడినప్పటికి జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు. కుట్రలు, కుతంత్రాలకు తాడేపల్లి ప్యాలెస్ నుండే సూచనలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు కొట్టిన సూపర్ సిక్స్ బాల్‌తో జగన్మోహన్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయి. విషం చిమ్ముతున్నారు. పెన్షన్‌ను ఒకేసారి రూ.1000 పెంచటంతోనే జగన్‌కు మతిపోయింది. ఇక తల్లికి వందనంతో జగన్ దిమ్మతిరిగింది. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం అమలు చేయటంతో.. ఫ్రస్టేషన్‌లో కూరుకుపోయిన జగన్ దిక్కుతోచక రోడ్ల మీదికొచ్చి అరాచకాలు చేసేలా వైసీపీ నేతలను ప్రోత్సహిస్తున్నాడు. రాబోయే రోజుల్లో అన్నదాత సఖీభవ కూడా అమలుచేయనున్నాం. అన్నదాతలందరూ సుఖంగా ఉంటే జగన్ కు మాత్రం దుఖీభవ కానుంది. ఈ విధంగా ఆఖరి బాల్ పడే సమయానికి వైసీపీ నామరూపాలు లేకుండా పోతుంది. డైవర్షన్ పాలిటిక్స్ ద్వారా పేర్ని నాని ప్రజల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు. పందికొక్కుల్లా బియ్యం బొక్కిన విషయం అందరికీ తెలుసు. ఓట్లు దండుకోవడానికి దొంగపట్టాలిచ్చిన విషయం కూడా అందరికీ తెలుసు. కొడాలి నానీ, వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుంది. వైసీపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. తప్పు చేసినవారికి దానికి తగ్గట్టుగా శిక్ష పడుతుంది. అంతే తప్ప ఎవరిమీదా రాజకీయ కక్షసాధింపులు ఉండవు. రేపటి పౌరులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే చంద్రబాబు ఆలోచన. రాబోయే రోజుల్లో ఏ కార్యక్రమం కూడా ఆగదు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలవుతాయి. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమాంతరంగా అమలుచేస్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడులు కూడా భారీగా రప్పించేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తుంటే వైసీపీ నాయకులు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారు. తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కర్నాటకకు బెంగళూరు మహారాష్ట్రకు ముంబాయి ఉన్నాయి.. మరి ఆంధ్రప్రదేశ్ వారికి ఏమున్నాయని ఎవరైనా అడిగితే.. మాకు చంద్రబాబు తెలివితేటలున్నాయి, ఆయన విజనే మాకు పెట్టుబడి అంటాం. రాబోయే రోజుల్లో అమరావతి, పోలవరం, బనకచర్ల పూర్తవుతాయి. యువకుల కంటే చంద్రబాబు పదిరెట్లు ఎక్కువ శ్రమ పడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా చంద్రబాబు ఇంకా మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేస్తారు. చంద్రబాబు తిరుమల, తిరుపతి దేవస్థానం మెట్టు ఎక్కి దేవుని దర్శనం చేసుకుని సాయంత్రానికల్లా కిందకు దిగగలరు. పేర్ని నాని ఎక్కగలరా? వయసుతో పనిలేదు, సేవ చేయాలనే తపన ఉండాలి. ప్రజాగ్రహానికి గురయినందునే వైసీపీ 11సీట్లకే పరిమితమయింది. సుపరిపాలన కోసం ప్రజలు కూటమికి అఖండ విజయం అందించారు. ఆ దిశగానే సీఎం చంద్రబాబు నడుస్తున్నారు. కక్ష సాధింపులకు ఆయన హయాంలో చోటు లేదు. వైసీపీ నాయకులు బురద జల్లుతారు, విషం చిమ్ముతారు. సమయానుకూ లంగా వారు చేసే పనులకు శిక్షలుంటాయని ఎమ్మెల్యే కుమారరాజా స్పష్టం చేశారు.

# వీలైనంత త్వరగా అద్దె సవరణలు

**- రెంట్ రివ్యూ కమిటీ సమీక్షలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**



విజయవాడ (చైతన్యరథం): ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సోమవారం విజయవాడలోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో రెంట్ రివ్యూ కమిటీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంకేతిక లోపాలను , క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను చైర్మన్ దృష్టికి కమిటీ సభ్యులు తీసుకుని వచ్చారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అద్దె సవరణలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం పలువురు సందర్శకుల వద్ద నుండి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# విద్యను జగన్ భ్రష్టు పట్టిస్తే..

# మంత్రి లోకేష్ గాడిన పెట్టారు

- వైసీపీ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా వర్శిటీలు
- పరిస్థితిని సమూలంగా మార్చేస్తున్న లోకేష్
- పలు సంస్కరణలతో విద్యావ్యవస్థ బలోపేతం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో 2019-24 మధ్య కాలంలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాడిలో పెడుతోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భూమిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్య, కళాశాల విద్య, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు.. అన్ని రకాల విద్యా సంస్థలను తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి వాడుకున్నాడని ధ్వజమెత్తారు. నారా లోకేష్ విద్యామంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక వాటన్నిటినీ గాడిలో పెడుతున్నారు. జగన్ జీవో నెంబర్ 117 ద్వారా పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారు. లోకేష్ ఆ జీవో నెంబర్ 117 ను రద్దు చేసి రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల విద్యను ప్రజల దరిచేరే విధంగా చేశారు. మంచి విలువలతో కూడిన విద్యను అందించేందుకు అనేక చర్యలు తీసుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు ఉన్న ప్రాథమిక పాఠశాలల్ని బలోపేతం చేస్తున్నారు. రాష్ట్రంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థనే దేశం మొత్తం చూసే విధంగా లోకేష్ తీర్చిదిద్దారు. ఇంటర్మీడియట్ విద్యను కూడా జగన్ సర్వనాశనం చేశాడు. గతంలో ఉండిన మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశాడు. లోకేష్ బాధ్యతలు తీసుకున్నాక ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి అమలు చేశారు. దీంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నిటినీ తన బంధువుల కోసం, తన పార్టీ వారి కోసం రాజకీయ పునరావాస కేంద్రాలుగా జగన్ మార్చేశారు. జగన్ తన సమీప బంధువైన సుందరవల్లిని నెల్లూరులోని సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా, తన అనుంగ అనుచరుడైన రామకృష్ణారెడ్డిని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, వైసీపీ అభిమాని, తన అనుచరుడైన ప్రసాద్ రెడ్డిని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా, కడపలో 2020 సంవత్సరంలో నెలకొల్పిన వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి సురేంద్రనాథ రెడ్డిని వైస్ ఛాన్సలర్‌గా నియమించుకున్నారు. తన బంధువులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వాళ్లకు ఉపాధి చూపించడం కోసం విశ్వవిద్యాలయాలను ఆయన వాడుకున్నారు. కానీ లోకేష్ మంత్రి అయిన తర్వాత విశ్వవిద్యాలయాలను రాజకీయాలకు వాడుకోకూడదని చెప్పి, నూతన ఆలోచనతో దేశంలో పేరెన్నిక గన్న ప్రొఫెసర్లను, ఉన్నత విద్యావంతులను, అర్హులైనవారిని మాత్రమే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నారు. లోకేష్‌కు విద్యా వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి ఉంది. 16,324 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వ హయాంలో కేవలం 5000 మాత్రమే ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అబద్ధపు ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం నేడు 16 వేల పై చిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేస్తోంది. ఆ ప్రక్రియ కూడా పూర్తికావచ్చింది. ఆగస్ట్ లోపలే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులను భర్తీ చేసి పాఠశాల విద్యను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2020లో తన బావమరిదిని వీసీగా నియమించుకునేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా జగన్‌రెడ్డి కడపలో ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ప్రారంభించేటప్పుడు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ ఇండియా అనుమతి తీసుకొని ప్రారంభించాలి. కానీ జగన్ అలా చేయలేదు. కడపలోని ఆర్కిటెక్చర్ కాలేజీకి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వాటిని ప్రారంభించడంతో విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం కాకపోతే ఆ యూనివర్సిటీ ఇచ్చే సర్టిఫికెట్లు దేశంలో ఎక్కడా కూడా చెల్లవు. దీంతో తమ భవిష్యత్‌పై గత 10, 15 రోజులుగా కడపలోని ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇటీవల విద్యాశాఖ మంత్రి లోకేష్ పుట్టపర్తి పర్యటనకు వెళ్లినప్పుడు ఆర్కిటెక్చర్ విద్యార్థులు ఆయనను కలిసి వారి సమస్యలను వివరించారు. భయాందోళనలను అవసరం లేదని, కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి అనుమతులు తీసుకొస్తామని వారికి మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి సమీక్షలపై సమీక్షలు చేస్తున్నారుగానీ ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి అనుమతి తీసుకోవడంలో ఎందుకు విఫలమయ్యారో విద్యార్థులకు స్పష్టం చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి డిమాండ్ చేశారు.

### విద్యకు అత్యంత ప్రాధాన్యత

గతంలో వాడుతున్న ముతక బియ్యానికి బదులుగా నేడు సన్న సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులకు విద్యా వ్యవస్థపై సానుకూ దృక్పథం ఏర్పడేందుకు, ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకోవడం, సత్సంబంధాలు ఏర్పడేందుకు మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. దేశంలో ఎక్కడా ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సమావేశాలు జరిగిన ఉదంతాలు లేవు. వేల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే రోజు వేల పేరెంట్, టీచర్ సమావేశాలు జరిపించటం విద్యామంత్రి లోకేష్‌కే సాధ్యమైంది. ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్రంలోని విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లే విధానానికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలోనే ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా నేడు అనేక విద్యా సంస్థలు మన రాష్ట్రానికి వస్తున్నాయి. అందులో ముఖ్యంగా బిట్స్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ కాలేజ్, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్, ఎల్ఆర్ఐ, సివిల్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ నేషనల్ క్వాంటం మిషన్ ఇలాంటి అత్యున్నత విద్యా సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. 2026-27 లోపు భవనాల నిర్మాణాలు కూడా పూర్తి చేసుకొని రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. అంతేకాకుండా వైసీపీ హయాంలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై విద్యార్థులను ప్రభుత్వం అనేక రకాల ఇబ్బందులు పెట్టింది. జగన్మోహన్ రెడ్డి అధికారం నుండి దిగిపోయేటప్పుడు వేల కోట్ల రూపాయల రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.1388 కోట్ల బకాయిలను చెల్లించి విద్యార్థులకు మేలు చేకూర్చింది. 2019 కంటే ముందు ఉన్న ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలను జగన్మోహన్ రెడ్డి చెల్లించని పరిస్థితిలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 640 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాం. ఏ కుటుంబమైనా సామాజికంగా, ఆర్థికంగా ముందుకు పోవాలంటే విద్య అత్యంత అవసరం. ఆ విద్య ప్రాధాన్యతను గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం.. రాష్ట్రంలో విద్యార్థులకు అనేక రకాలైన సౌకర్యాలను కల్పిస్తోంది. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడకు పోయినా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు మంచి చదువులు చదువుకుని, మంచి ఉద్యోగాలు పొందుతున్నారంటే అది చంద్రబాబు నాయుడు దూర దృష్టితో తీసుకున్న చర్యల కారణంగానే. అదేవిధంగా లోకేష్ విద్యామంత్రి అయిన తర్వాత ఈ సంవత్సరంలో అనేక రకాల విద్యా సంస్కరణలు చేపట్టారని ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తెలిపారు.

# బీసీ గురుకులాల్లో యోగా టీచర్లను నియమించండి

- కేంద్రమంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కు మంత్రి సవిత వినతి

అమరావతి (చైతన్యరథం): బీసీ హాస్టళ్ల విద్యార్థుల అదనపు రోగ నిరోధ శక్తి పెంపుదలకు కేంద్ర ఆయుష్ శాఖ ఆమోదించిన ఆయుర్వేద మూలికలతో తయారు చేసిన పౌడర్‌ను అందజేయడానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కోరారు. బీసీ గురుకుల పాఠశాలల్లో యోగా టీచర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా మొదటి రోజైన సోమవారం న్యూఢిల్లీలోని కేంద్ర ఆయుష్ శాఖ కార్యాలయంలో కేంద్రమంత్రిని మంత్రి సవిత కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని బీసీ హాస్టళ్ల విద్యార్థులకు ముఖ్యంగా కిశోర వయస్సు బాలికలకు అదనపు రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి అశ్వగంధ, శతావరి, బ్రాహ్మీ, తులసి, శంఖపుష్పి వంటి ఆయుర్వేద మూలికలతో తయారు చేసిన పౌడర్ ప్యాకెట్లను అందజేయాలని నిర్ణయించామన్నారు. కేంద్ర ఆయుష్ శాఖ ఆమోదించిన ఈ పౌడర్ ను అందజేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పౌడర్‌ను వినియోగించడం వల్ల విద్యార్థుల్లో పోషకాహార లోపాల నివారణతో పాటు రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని, మానసిక అభివృద్ధి, ఏకాగ్రత మెరుగవుతుందని తెలిపారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా మొదటి విడతలో విజయనగరం, అనంతపురం, కర్నూలు బీసీ హాస్టళ్ల విద్యార్థులకు ఈ పౌడర్ ప్యాకెట్లు అందజేయాలని కేంద్రమంత్రిని మంత్రి సవిత కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన భోజనం అందించాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిలో భాగంగా, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకంలోనూ, అన్ని సంక్షేమ హాస్టళ్లలోనూ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తోందన్నారు.



### యోగాతో ఎంతో మేలు

యోగా వల్ల ఎంతో మేలు కలుగుతుందని, ముఖ్యంగా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండే అవకాశముందని మంత్రి సవిత తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో యోగా టీచర్ నియమకానికి అనుమతివ్వాలని కేంద్రమంత్రి ప్రతాప్‌రావు జాదవ్ ను కోరారు. యోగా టీచర్ల ఆర్థిక నిర్వహణ కేంద్రమే భరించేలా చూడాలని ఆ వినతిపత్రంలో మంత్రి సవిత తెలిపారు. ఈ వినతులపై కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సోనిడియా, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు

- వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతోనే కరెంట్ కష్టాలు
- వ్యవస్థలను గాడిలో పెడుతున్న కూటమి ప్రభుత్వం
- గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరాకు కృషి
- వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్
- కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో లోడ్ కష్టాలకు చెక్
- ప్రకాశం జిల్లా పర్యటనలో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



కనిగిరి/దర్శి (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు చేసిన తప్పిదాలతోనే రాష్ట్రానికి కరెంట్ కష్టాలు వచ్చాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లా, కనిగిరి గార్లపేట రోడ్డులో రూ. 3.80 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్ స్టేషన్‌కు మంత్రి డీబీవీ స్వామితో కలిసి సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఇప్పటి వరకు 12 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామన్నారు. ముఖ్యంగా రైతుల వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. ఇప్పటి వరకు 75 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రైతులకు ఇచ్చే ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం ప్రభుత్వం రూ. 2.60 లక్షల వ్యయం చేస్తుందని ఈ సందర్భంగా చెప్పారు. వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

### సూర్యఘర్ పథకాన్ని మరింతగా వినియోగించుకోవాలి....

పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు సూచించారు. దీంతో విద్యుత్ ఛార్జీలు తగ్గడంతో పాటు వినియోగ భారం కూడా అదుపులో ఉంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10 వేల సూర్య ఘర్ కనెక్షన్లు ఇచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో పాటు అధికారులు కూడా బ్యాంకర్లతో మాట్లాడి ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి కోరారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా వైసీపీ ప్రభుత్వం వినియోగించుకోకుండా వెనక్కి పంపిందని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే... తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలను పెంచి, ప్రజల నెత్తిన భారం వేశారని మండి పడ్డారు. అన్ని వ్యవస్థల్నీ సర్వనాశనం చేసిన వైసీపీ పెద్దలు కరెంట్ కష్టాలకు కారణమయ్యారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థల్నీ గాడిలో పెడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా... కూటమి ప్రభుత్వం ఉన్నంతకాలం విద్యుత్ ఛార్జీలు పెంచే ఉద్దేశం లేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

### అధిక లోడ్‌తో ఇబ్బందులు లేకుండా...

రాష్ట్రంలోని ప్రజలందరికీ 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా, దర్శిలో 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు సోమవారం నాడు భూమి పూజ చేశారు. అనంతరం దర్శిలో జరిగిన సుపరిపాలన – తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించిన మంత్రి.., సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం.., గత సంవత్సరకాలంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోనూ అధిక లోడ్ వల్ల వచ్చే లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఐదు సంవత్సరాల్లో అన్ని వ్యవస్థల్నీ నిర్వీర్యం చేసిన వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలందరినీ ఇబ్బందుల పాలు చేశారన్నారు.

# కూటమి పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు

## కడుపుమంటతో రగిలిపోతున్న వైసీపీ : మంత్రి డోలా

- సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- రప్పా రప్పా అన్న వ్యాఖ్యలు మాజీ ముఖ్యమంత్రి సమర్థించడం దేనికి సంకేతం
- రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు
- రాష్ట్రానికి అప్పులు రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర
- చీమకుర్తిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం / చీమకుర్తి, (చైతన్యరథం) :
కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అందుకే వైసీపీ నేతలు కడుపుమంటతో రగిలిపోతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తి జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యుడు బి.ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన, అమలు చేయబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తున్నామన సంవత్సర కాలంలోనే తల్లికి వందనం, దీపం పథకం, పెన్షన్ల పెంపు హామీలు అమలు చేసామని, ఆగస్టు మాసంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ ఒక్కొక్కటిగా అందిస్తూన్నమని తెలిపారు. ఏడాది కూటమిపాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అన్నారు. ఏడాదిలోనే సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 100 కోట్ల రూపాయల ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ నేతలు బహిరంగ మీటింగ్లు పెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని స్వామి మండిపడ్డారు.

వైసీపీ నేతలు చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలను మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమర్ధిస్తున్నాడని గంగమ్మ జాతరలో పొట్టేలు తలలు నరికినట్టు రఫా రఫా నరికితే తప్పేంటని మాజీ ముఖ్యమంత్రి మాట్లాడడం దేనికి సంకేతమని స్వామి ప్రశ్నించారు.

రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తూ అభివృద్ధి దిశగా రాష్ట్రం దూసుకుపోతుంటే వైసీపీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని 200 తప్పుడు మెయిల్స్ పెట్టి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహిళలను అగౌరపరుస్తూ మాట్లాడడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమని నిరసన చేయకుండా హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధించి వ్యక్తిగత పనులకు కూడా ఆటంకాలు కలిగించారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు ఇస్తే రాష్ట్రంలో శాంతిభద్రతకు విఘాతం కలిగించేలా మాట్లాడుతున్నారన్నారు. వైసీపీకి పోగాలం దాపరించే ఇలా వ్యవహరిస్తున్నారని, వైసీపీని రాజకీయంగా బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

- మరిన్ని కొనుగోలు కేంద్రాలు
- యాప్‌లో నమోదుకాని రైతుల నుంచీ కొనుగోళ్లు
- అవసరమైతే అద్దెకు ప్రైవేట్ గోడౌన్లు
- మార్క్‌ఫెడ్ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి అచ్చెన్న



గుంటూరు (చైతన్యరథం): మార్క్‌ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం గుంటూరు రూరల్ ప్రాంతంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పొగాకు సాగుచేసే ప్రాంతాలైన ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్‌లు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, పర్చూరు ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, ఏలూరి సాంబశివరావు, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులతో పొగాకు కొనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 2024-25 సంవత్సరంలో నల్లబర్లీ పొగాకు 80 మిలియన్ కిలోల ఉత్పత్తి జరిగిందన్నారు. 22 పొగాకు కంపెనీలు 36.00 మిలియన్ కిలోల పంటను కొనుగోలు చేసాయన్నారు. ఈ నెల 21 నుండి సన్న, చిన్నరైతులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు యాప్‌లో నమోదు కాని పొగాకు రైతులందరికీ లబ్ధి చేకూరేలా మార్క్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ఏ రైతు దగ్గరా కేజీ పొగాకు కూడా మిగలడానికి వీల్లేదని, జూలై నెలలో కనిష్ఠంగా 1 కేజీ నుంచి గరిష్ఠంగా 20 క్వింటాల పొగాకు వరకు ఉన్న రైతుల వద్ద అత్యవసరంగా పొగాకును కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు. చిన్న రైతులకు తోడ్పాటును ఇవ్వటంతో పాటు పెద్ద రైతుల వద్ద కూడా త్వరితగతిన పొగాకు కొనుగోళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైన మేర కొనుగోళ్ల కేంద్రాలను పెంచాలని, గోడౌన్స్ సరిపోకపోతే ప్రైవేట్ గోడౌన్స్‌ను అద్దెకు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద నుండి గోడౌన్స్ కు పొగాకును తరలించేందుకు రవాణా ఖర్చులతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని మంత్రి దృష్టికి కలెక్టర్లు తీసుకురాగా వెంటనే స్పందించారు. రవాణా ఖర్చులను మార్క్ ఫెడ్ భరిస్తుందని కలెక్టర్లకు హామీ ఇచ్చారు. కొనుగోలు యాప్‌లో నమోదైన రైతుల వద్దనే కాకుండా నమోదు కాని రైతుల వద్ద కూడా పొగాకును కొనాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నుండి రైతులకు ఈ సమాచారం చేరవేయాలని, ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళు జరగాలన్నారు. రానున్న సీజన్‌లో రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలను వేయాలని అందుకు వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

### రైతులకు అందుబాటులోకి ఎరువులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1276 ఆర్ఎస్‌కే, (రైతు సేవా కేంద్రం) పీఏసీఎస్ లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఎరువులు వాడకం ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని ఆర్ఎస్‌కే ల ద్వారా రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్ఠ చర్యలు చేప్టట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ డీల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మార్కెటింగ్ డైరెక్టర్ సునీత, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ప్రభుత్వం కృషి

- రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు
- నాణ్యమైన బియ్యంతో భోజనం, అన్ని సౌకర్యాలు
- పేద విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ప్రకాశం జిల్లా కురిచేడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- పొదిలి ఎస్సీ బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లలో నిర్మాణ పనుల పరిశీలన



కురిచేడు/ పొదిలి (చైతన్యరథం): పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా కురిచేడులో డా.బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో మంత్రి డా. స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సౌకర్యాలు, సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదిలిలో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లలో మరమ్మత్తు పనులను మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడిన మంత్రి విద్య ఆవశ్యకతను వారికి వివరించారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కూటమి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నాం. పొదిలి ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో 90 శాతం, బాలికల హాస్టల్ లో 70 శాతం మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం పెడుతున్నాం. రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్ సెంటర్లు 10కి పెంచాం. ఐఐటీ, నీట్ లో అతి కొద్ది మార్కులతో సీట్లు పొందలేకపోయిన 80 మంది విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నాం. ఏదైనా అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాంత్వన పథకంతో రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. త్వరలో 11 రకాల వస్తువులతో గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు కాస్మోటిక్స్ కిట్స్ అందజేస్తాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా స్వామి స్పష్టం చేశారు.

# ఆంజనేయస్వామి ఆలయ భూములపై వైసీపీ వ్యక్తి కన్ను

- రికార్డులు మార్చి కొట్టేసేందుకు కుట్ర
- కాపాడాలంటూ గ్రీవెన్స్ లో ఫిర్యాదు
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు





అమరావతి (చైతన్యరథం): తమ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయ భూమిని వైసీపీకి చెందిన కాలువ బాలగురవారెడ్డి ఆయన భార్యపేరున మార్పించుకొని రికార్డులు తారుమారు చేశారని ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం నాగేళ్లముడుపు గ్రామానికి చెందిన తాడి చలమారెడ్డి మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపించి ఆలయ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన దేవర్ల గురమ్మ అభ్యర్థిస్తూ.. తన స్థలంలో చిన్న గుడిసెలో నివాసం ఉంటుంటే.. మరోక చోట తనకు స్థలం ఇప్పిస్తానని చెప్పి బలవంతంగా తనను ఖాళీ చేయించి సచివాలయం, రైతు భరోసా కేంద్రం కట్టారని తెలిపారు. తాను నివసించేందుకు ఎటువంటి స్థలం చూపకుండా వైసీపీ నేతలు మోసం చేశారని, అడిగితే తనను కొట్టి హింసించారని, దయచేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కడప జిల్లా దువ్వూరు మండలానికి చెందిన సీతారామయ్య విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ వారు తన వాటర్ ప్లాంట్ వద్దకు వచ్చి బెదిరించి దాడి చేశారని.. నరసింహారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, త్రిపాటి రెడ్డి వలన తనకు ప్రాణహాణి ఉందని.. దయచేసి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వం దివ్యాంగులకు సంబంధించి అనేక బెనిఫిట్స్‌ను రద్దు చేసి అన్యాయం చేసిందని, దయచేసి వాటిని పునరుద్ధరించడంతోపాటు.. దివ్యాంగులకు స్వయం ఉపాధి నిమిత్తం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని పీడబ్ల్యూడీ ఫెడరేషన్ సభ్యులు అభ్యర్థించారు.

కాకినాడ జిల్లా రౌతులపూడికి చెందిన కాకుల రామారావు అభ్యర్థిస్తూ గత 60 సంవత్సరాలనుండి తాము సాగుచేసుకుంటున్న భూమిని వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిగా చిత్రీకరించి తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, జగనన్న కాలనీ పేరుతో తోటలోని మామిడి చెట్లను నరికేశారని.. దయచేసి తన వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని.. అలాగే నష్టపరిహారం ఇప్పించాలని వేడుకున్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు

- వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతోనే కరెంట్ కష్టాలు
- వ్యవస్థలను గాడిలో పెడుతున్న కూటమి ప్రభుత్వం
- గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటల విద్యుత్ సరఫరాకు కృషి
- వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్
- కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో లోడ్ కష్టాలకు చెక్
- ప్రకాశం జిల్లా పర్యటనలో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



కనిగిరి/దర్శి (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు చేసిన తప్పిదాలతోనే రాష్ట్రానికి కరెంట్ కష్టాలు వచ్చాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లా, కనిగిరి గార్లపేట రోడ్డులో రూ. 3.80 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్ స్టేషన్‌కు మంత్రి డీబీవీ స్వామితో కలిసి సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఇప్పటి వరకు 12 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామన్నారు. ముఖ్యంగా రైతుల వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. ఇప్పటి వరకు 75 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రైతులకు ఇచ్చే ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం ప్రభుత్వం రూ.2.60 లక్షల వ్యయం చేస్తుందని ఈ సందర్భంగా చెప్పారు. వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

**సూర్యఘర్ పథకాన్ని మరింతగా వినియోగించుకోవాలి....**

పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు సూచించారు. దీంతో విద్యుత్ ఛార్జీలు తగ్గడంతో పాటు వినియోగ భారం కూడా అదుపులో ఉంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10 వేల సూర్య ఘర్ కనెక్షన్లు ఇచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో పాటు అధికారులు కూడా బ్యాంకర్లతో మాట్లాడి ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి కోరారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా వైసీపీ ప్రభుత్వం వినియోగించుకోకుండా వెనక్కి పంపిందని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే... తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలను పెంచి, ప్రజల నెత్తిన భారం వేశారని మండి పడ్డారు. అన్ని వ్యవస్థల్నీ సర్వనాశనం చేసిన వైసీపీ పెద్దలు కరెంట్ కష్టాలకు కారణమయ్యారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థల్నీ గాడిలో పెడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా... కూటమి ప్రభుత్వం ఉన్నంతకాలం విద్యుత్ ఛార్జీలు పెంచే ఉద్దేశం లేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

**అధిక లోడ్‌తో ఇబ్బందులు లేకుండా...**

రాష్ట్రంలోని ప్రజలందరికీ 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా, దర్శిలో 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు సోమవారం నాడు భూమి పూజ చేశారు. అనంతరం దర్శిలో జరిగిన సుపరిపాలన – తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించిన మంత్రి.., సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం.., గత సంవత్సరకాలంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోనూ అధిక లోడ్ వల్ల వచ్చే లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఐదు సంవత్సరాల్లో అన్ని వ్యవస్థల్నీ నిర్వీర్యం చేసిన వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలందరినీ ఇబ్బందుల పాలు చేశారన్నారు.

# కూటమి పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు

## కడుపుమంటతో రగిలిపోతున్న వైసీపీ : మంత్రి డోలా

- సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- రప్పా రప్పా అన్న వ్యాఖ్యలు మాజీ ముఖ్యమంత్రి సమర్థించడం దేనికి సంకేతం
- రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు
- రాష్ట్రానికి అప్పులు రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర
- చీమకుర్తిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం / చీమకుర్తి, (చైతన్యరథం) :

కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అందుకే వైసీపీ నేతలు కడుపుమంటతో రగిలిపోతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా

సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తి జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి డోలా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యుడు బి.ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన, అమలు చేయబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తున్నామన సంవత్సర కాలంలోనే తల్లికి వందనం, దీపం పథకం, పెన్షన్ల పెంపు హామీలు అమలు చేసామని, ఆగస్టు మాసంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ ఒక్కొక్కటిగా అందిస్తున్నమని తెలిపారు. ఏడాది కూటమిపాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అన్నారు. ఏడాదిలోనే సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్ల రూపాయల ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ నేతలు బహిరంగ మీటింగ్లు పెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని స్వామి మండిపడ్డారు. వైసీపీ నేతలు చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలను మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమర్థిస్తున్నాడని గంగమ్మ జాతరలో పొట్టేలు తలలు నరికినట్టు రఫా రఫా నరికితే తప్పేంటని మాజీ ముఖ్యమంత్రి మాట్లాడడం దేనికి సంకేతమని స్వామి ప్రశ్నించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తూ అభివృద్ధి దిశగా రాష్ట్రం దూసుకుపోతుంటే వైసీపీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని 200 తప్పుడు మెయిల్స్ పెట్టి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహిళలను అగౌరపరుస్తూ మాట్లాడడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమని నిరసన చేయకుండా హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధించి వ్యక్తిగత పనులకు కూడా ఆటంకాలు కలిగించారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు ఇస్తే రాష్ట్రంలో శాంతిభద్రతకు విఘాతం కలిగించేలా మాట్లాడుతున్నారన్నారు. వైసీపీకి పోగాలం దాపరించే ఇలా వ్యవహరిస్తున్నారని, వైసీపీని రాజకీయంగా బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

# కార్యకర్తలే టీడీపీ బలం, బలగం

- కష్టపడినవారికి గుర్తింపు ఖాయం
- సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- ఓర్వలేక ప్రజల్లో విద్వేషాల సృష్టికి వైసీపీ కుట్రలు
- ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిన బాధ్యత తీసుకోవాలి
- పార్టీ సమన్వమ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు



ముమ్మిడివరం (చైతన్యరథం): ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల బలం మన టీడీపీకి మాత్రమే సొంతమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోనలో సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, సీనియర్ నాయకుల సమన్వయ సమావేశంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అధికారం ఉన్నా.. లేకున్నా అండగా నిలిచే కార్యకర్తలు మనకే సొంతమన్నారు. పార్టీ ఏర్పడినప్పటి నుండి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఇప్పుడు ఆ కమిటీలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా కుటుంబ సాధికార సారథుల నియామకానికి శ్రీకారం చుట్టాం. కుటుంబ సాధికార సారథుల నియామకం పూర్తి చేసుకుంటే మరో 40 సంవత్సరాలు టీడీపీ పటిష్టంగా నిలిచిపోతుంది. కార్యకర్తల పనితీరు, పని చేసిన వారి వివరాలు పార్టీ సేకరిస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో కేసులు, అరెస్టులు, దాడులు, దుర్మార్గాలపై పోరాటం చేసిన వారికి ఇప్పుడు అవకాశాలు లభిస్తున్నాయి. వైసీపీ పాలనలో ఎంతోమంది ప్రజలను, కార్యకర్తలను వేధించి చంపేశారు. వైసీపీ ఎమ్మెల్సీ ఏకంగా దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారు. చివరికి మన పార్టీ అధినేత చంద్రబాబుని కూడా అక్రమంగా అరెస్టు చేసి పార్టీని దెబ్బతీయాలనుకున్నారు. కానీ.. కార్యకర్తలు అండగా నిలిచి 93 శాతం సీట్లు గెలిపించి అఖండ మెజారిటీతో అధికారాన్ని అందించారు. ఈ గెలుపు, ఈ అధికారం కార్యకర్తల శ్రమ.. కార్యకర్తల కష్టం మాత్రమే. కష్టబడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారు. గత ఏడాది కాలంలో మనం చేసిన అభివృద్ధిని గడప గడపకి చెప్పాలి. రూ.30తో దివంగత ఎన్టీఆర్ ప్రారంభించిన పెన్షన్ ఇప్పుడు రూ.4000 చేసిన ఘనత మనదే. దివ్యాంగులకు రూ.6000, మంచానికే పరిమితం అయిన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. దీపం పథకంతో 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాం. ప్రతి బిడ్డకి తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకి రూ.20 వేలు ఇవ్వబోతున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించబోతున్నాం.

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పేదరిక నిర్మూలన కోసం పీ 4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు శ్రీకారం చుట్టాం. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పనులు పరుగులు తీయిస్తున్నాం, ఇవన్నీ చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు, కులాలు, మతాల మధ్య విభేదాల సృష్టికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే మతం పేరుతో రాజకీయం చేశారు. పల్నాడులో పరామర్శ పేరుతో దళితుడిని తొక్కి చంపేశారు. గుడివాడలో కావాలని పార్టీ నాయకులను, పోలీసులను దుర్భాషలాడారు. బీసీ మహిళను అడ్డం పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా అలజడులు సృష్టించండి అని.. వైసీపీ కార్యకర్తలను ఆ పార్టీ నాయకుడు పేర్ని నాని రెచ్చగొడుతున్నాడు. మరోవైపు ఆ పార్టీ నాయకుడు విశ్వరూప్ పోలీసులను బెదిరిస్తున్నాడు. జగన్ రెడ్డి ఎలాంటి దుర్మార్గుడో, ఎంతటి అరాచక శక్తో ప్రజలు గుర్తించాలి.

టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వారికి, చంద్రబాబు ఇంటిపైకి దాడికి వెళ్లిన వారికి జగన్‌రెడ్డి మంత్రి పదవులిచ్చాడు. ఇప్పుడు టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గురించి వైసీపీ నేతలు మాట్లాడిన మాటలు వారి నీచబుద్ధికి నిదర్శనం. చంద్రబాబు వయసు గురించి మాట్లాడే వైసీపీ నాయకులకు ఆయన పనితీరుతో పోటీపడగల ధైర్యం ఉందా? రాష్ట్రానికి పెట్టుబడులు కూడా పెట్టుబడిదారులకు లేఖలు రాస్తున్నారు.

వైసీపీ అరాచక పాలనతో నష్టపోయిన రాష్ట్రాన్ని బాగుచేసే ప్రయత్నం చేస్తుంటే.. ఇలాంటి కుట్రలు సిగ్గు చేటు. ప్రజలు, కార్యకర్తలు వైసీపీ నేతల అరాచకాలపై సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేయాలి. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకున్నా.. కర్మ ఎవరినీ వదిలిపెట్టదని గుర్తించుకోవాలి. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనదే.. మన కార్యకర్తలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదనేందుకు యువనేత లోకేష్‌కు వచ్చిన మెజార్టీ నిదర్శనం. మత్స్యకారులకు వలలు, పడవలు, 50 సంవత్సరాలకి పెన్షన్, వేట నిషేధ సమయంలో భృతి పెంచిన ఘనత టీడీపీదే. వనరులు పుష్కలంగా ఉన్నాయి.. వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా... మన రాష్ట్రాన్ని ప్రపంచ పటంపై ఉంచే బాధ్యత తీసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# ఆర్థిక నేరస్తులను శిక్షించరా?

జనం సొమ్ముతో అవినీతి సామ్రాజ్యాలు నిర్మించుకున్న ఆర్థిక నేరస్థుల కేసులు ఏళ్లు గడుస్తున్నా అతీగతీ ఉండటం లేదు. నేర తీవ్రత కళ్లకు కడుతున్నా ఆర్థిక నేరస్థుల కేసులపై విచారణ పూర్తికావడానికి, తీర్పురావడానికి ఏళ్లకేళ్లు పట్టడమేమిటి? చట్టం ముందు అందరూ సమానమేనని చెప్పుకోవడానికే తప్ప.. ఆచరణలో ఎక్కడ అమలవుతుంది? ఆర్థిక నేరస్థుల కేసులు ఎన్నేళ్లకు తెములుతాయో చెప్పగల నాథుడే లేడు దేశంలో. న్యాయస్థానాల ఆదేశాల మేరకు విచారణ జరుగుతున్న కేసుల్లో కూడా సత్వరం దోషులకు శిక్షలు పడతాయనుకొనే వీలులేకుండా పోయింది. నిందితులు ఒకరి తరువాత ఒకరు డిస్‌ఛార్జి పిటిషన్లు వేసి విచారణ అడ్డుకొంటున్నారు. ఆర్థిక నేరస్థుల కేసుల విచారణను జాప్యం చెయ్యడానికి నిందితులు చేసే ప్రయత్నాలను దర్యాప్తు సంస్థలు అడ్డుకోవడం లేదు. వాయిదాలపై వాయిదాలేస్తూ ఏళ్లకు ఏళ్లు కొనసాగుతున్న విచారణలు దమ్ములేని దర్యాప్తు సంస్థలు వేసే పిల్లి మొగ్గలవల్లే అవినీతి సామ్రాట్‌ల ఆటలు యథేచ్ఛగా సాగుతున్నాయి. తప్పుచేస్తే దేశాక్షుడినే బోనెక్కించగల స్థాయిలో అమెరికాలో ప్రాసిక్యూషన్ వ్యవస్థ రాణిస్తుంటే, అదే భారత్‌లో ఆర్థిక నేరస్థులు అపూర్వ వైభవంతో వెలిగిపోతున్నారు. భారత్‌లో రాజకీయ అవసరాల కోసం ఆర్థిక నేరస్థులపట్ల చట్టం చుట్టంగా మారుతుంది. కత్తికి రెండువైపులా పదునన్నట్టు చట్టాలను కూడా రెండు రకాలుగా ఉపయోగిస్తున్నారు. ఎముకలోంచి మూలుగను పీల్చి పిప్పి చేసినట్టు సహజ వనరులను కబళించిన ఆర్థిక నేరస్థులకు రాచమర్యాదలు దక్కడం జాతికి ఏవిధంగా శోభనిస్తుంది? సమ్మిళిత సుస్థిరాభివృద్ధిని స్వాహాచేసే రక్కసి అవినీతి. దానిపై ఉక్కుపాదం మోపడంలో మీనమేషాలు లెక్కపెడితే మిగిలేది ఇక జనజీవన విధ్వంసం కాదా? సీబీఐ, ఈడీవంటి సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు లోనవడంవల్ల కేసులు కోర్టుల్లో ఏళ్లతరబడి విచారణ కొనసాగుతుంది. రాజకీయ లబ్ధి కోసం కేసులను వాడుకోవడంతో రాష్ట్రాల్లో భారీ స్కామ్‌లు జరిగినా విచారణ వేగంగా జరగడం లేదు. కానీ భయంకరమైన ఆర్థిక నేరాలకు పాల్పడిన వారుకూడా బెయిల్‌పై ఉండి శిక్షలు లేకుండా, వాయిదాలకు వెళ్లకుండా తిరుగడంతో న్యాయవ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోయారు. కోట్లాది రూపాయలు దోచుకున్నవారిని శిక్షించకపోవడం ఒక నేరాన్ని మించిన నేరంగా మారుతోంది. ఇది కేవలం చట్టాలపట్ల అనాదరణ మాత్రమే కాదు –ప్రజాస్వామ్య బలహీనతకు ఉదాహరణ ఆర్థిక లాభం కోసం చట్టాలను అతిక్రమించడం.

స్వతంత్ర భారత చరిత్రలో కనీవినీ ఎరుగని అవినీతి అనకొండ –జగన్ రెడ్డి. ఆనాడు తండ్రి అధికారమే పెట్టుబడిగా క్విడ్ ప్రొ కో పద్ధతిలో నీకది నాకిది ద్వారా రూ.43వేల కోట్ల అవినీతికి పాల్పడ్డాడంటూ జగన్‌రెడ్డిపై సీబీఐ 11, ఈడీ 9 అభియోగ పత్రాలు దాఖలు చేశాయి. జగన్‌రెడ్డి అవినీతి కేసుల విచారణ పన్నెండేళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందం కావడానికి కారణం ఏమిటని సుప్రీంకోర్టు అనేకసార్లు సీబీఐని నిలదీసింది. జగన్‌పై వున్న కేసుల నత్తనడకకు కారణాలు వెల్లడిస్తూ ప్రమాణపత్రం దాఖలు చేయాలని లోగడ ఆదేశించినా ఎందుకు స్పందించలేదని కూడా సూటిగా ప్రశ్నించింది. ఆవేశం అదుపు తప్పినప్పుడు ఒక హత్య జరగవచ్చు. కానీ, ఆర్థిక నేరం అటువంటిదికాదు. నీతి తప్పినవారు కొందరు కలిసి కుట్రపన్ని పచ్చిస్వార్థంతో పనిగట్టుకుని చేసే ఆర్థిక నేరమది అని, ఖజానాకు తీవ్రమైన నష్టం కలిగించే ఇలాంటి ఆర్థిక నేరాలను ఉపేక్షించరాదని, దేశ ఆర్థిక ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించాలని 2013లో జగన్‌రెడ్డి కేసులో సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఆర్థిక నేరగాళ్లను శిక్షించకపోతే మొత్తం సమాజమే అన్యాయమైపోతుందని కూడా మరో కేసులో సుప్రీం స్పష్టం చేసింది. కుట్రలు, కుతంత్రాలతో జరిగిన ఆర్థిక నేరాలను తీవ్రంగా పరిగణించాలని సర్వోన్నత న్యాయస్థానం పునరుద్ఘాటిస్తూనే వుంది. ప్రజలకు చెందాల్సిన వనరులను దిగమింగిన ప్రబుద్ధులు బయట స్వేచ్ఛావిహారం చేస్తుంటే ఇక చట్టబద్ధమైన పాలనకు అర్థమేముంటుంది? మొత్తం మేసిందెంతో ఎవరికీ అంతుపట్టకపోయినా– రూ.43వేల కోట్ల అక్రమాస్తులను వెనకేసుకున్నారనే నేరాభియోగాలను నెత్తిన పెట్టుకుని నిర్లజ్జగా తిరుగుతున్న జగన్‌రెడ్డి దాదాపు 12 ఏళ్లనుండి బెయిల్‌పై బయట ఉన్నారు. ఆయనను అధికారంలోంచి ప్రజలు కిందికి ఈడ్చినా ఇంకా ఆ మదాన్ని విడవకుండా బట్టలూడదీసి నిలబెడతామంటూ పోలీసులనే బెదిరిస్తున్నారు. ఆర్థిక నేరగాళ్లను సకాలంలో శిక్షించకుండా ఉపేక్షిస్తే సమాజానికి జరిగే నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదు.

ఒక్కో కేసులో ఏడేళ్లనుంచి యావజ్జీవం దాకా శిక్షపడే తీవ్ర ఆర్థిక నేరాల్లో మొదటి ముద్దాయి అయిన జగన్‌రెడ్డి వేలసార్లు వాయిదాలకు వెళ్లకుండా కోర్టులకు మొహం చాటేసి రాష్ట్రాన్ని చెండుకు తింటున్న జగన్ పైశాచికత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించకుండా శిక్షించాల్సిన బాధ్యత న్యాయస్థానాలపై వుంది. నేడు న్యాయం అంగడిలో దొరికే వస్తువు అయింది. సీబీఐ, ఈడీవంటి దర్యాప్తు సంస్థలపై రాజకీయ క్రీనీడలు పెరిగిపోయాయి. రాజ్యాంగ వ్యవస్థల స్వతంత్రత, నిష్పాక్షికతలు ప్రశ్నార్థకమయ్యాయి. చట్టానికి అందరూ సమానమని పేద, ధనికలేకుండా నేర తీవ్రత ఆధారంగా శిక్షలు విధిస్తారనే నమ్మకం లేకుండాపోయింది. అనేక అవినీతి కేసులలో ప్రథమ ముద్దాయిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి కనీసం విచారణకు కూడా హాజరుకాకుండా ఎనిమిదేళ్లుగా మినహాయింపు ఎలా పొందగలుగుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్థిక నేరాల్లో ఖ్యాతి గడించిన జగత్ కంత్రీ సైతం జనం ముందుకొచ్చి నీతులు చెబుతున్నారు. ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చి జాతి వనరులను మరింత స్వేచ్ఛగా గుటకాయ స్వాహా చేసినా జగత్ కంత్రీలపై ఈగైనా వాలనంత అవ్యవస్థ మన దేశంలో రాజ్యమేలుతోంది. స్వార్థంతో, కుట్రలతో అపార ప్రజాధనం దోపిడీతో ముడిపడిన ఆర్థిక నేరాలపట్ల కఠినంగా వ్యవహరించడం లేదు. ప్రజలకు చెందాల్సిన జాతి సంపదను దోచుకుతిన్నటువంటి ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టి దండించడంలో దర్యాప్తు సంస్థలు కూడా మీన వేషాలు లెక్కిస్తున్నాయి. నేరవిచారణలో రాజ్యాంగాన్ని, చట్టాలనూ నిలబెట్టడమే తన ధ్యేయమని సీబీఐ అంటుంది. మరి అటువంటి దర్యాప్తు సంస్థ ఏళ్ల తరబడి జగన్ అవినీతి కేసులను కొలిక్కి తీసుకురావడంలో తన చేతకానితనాన్ని ఎలా సమర్థించుకుంటుంది? ప్రజా సంక్షేమానికి ఉపయోగపడాల్సిన ప్రభుత్వ సొమ్మును బొక్కిన రాజకీయ బకాసురులను ఉపేక్షిస్తూ ఊరుకుంటే, భారతదేశం రక్తమాంసాలను జుర్రుకునే ఆర్థిక నేరాలు తీవ్ర మవుతాయి. వందల వేల కోట్ల రూపాయల కుంభకోణాల్లో నిందితులైన వారికి రాచమర్యాదలు దక్కుతుంటే, వారి స్వాహాపర్వాలను అలాగే కొనసాగిస్తారు. ఆర్థిక నేరస్థులకు తగిన దండనలేని దౌర్భాగ్య స్థితిలో రాజకీయ అవినీతి సర్వసాధారణ విషయంగా మారిపోయింది.

- నీరుకొండ ప్రసాద్

# సుపరిపాలనతో ప్రజలు హర్షం...



పెదన నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే కాగిత



పుట్టపర్తి నియోజకవర్గంలో వృద్ధుడికి ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే పల్లె



జగ్గయ్యపేటలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్



విస్సన్నపేట మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో పర్యటిస్తున్న టీడీపీ కార్యకర్తలు



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్



అరకు వేలిలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న మాజీమంత్రి శ్రావణ్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



తంబళ్లపల్లె నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



డోన్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



పాణ్యంలో ఇంటింటికి పర్యటిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పడలా భూదేవి కరపత్రాల పంపిణీ



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టిన ముప్పిడి వెంకటేశ్వరరావు



మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే గద్దె



యర్రగొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత గూడూరి ఎరిక్షన్‌బాబు



పత్తికొండలో కే.ఈ శ్యాంబాబు పర్యటన, ఇంటింటి ప్రచారం



ఒంగోలులో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

# కుటుంబాన్ని సాధికారత వైపు నడిపించడమే మా లక్ష్యం

- సాలూరులో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం పరిధిలోని పాచిపెంట మండలంలోని కేసలి గ్రామంలో "ఇంటింటికి తెలుగుదేశం – సుపరిపాలనలో తొలిఅడుగు 4.1" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ వారి సమస్యలను, అభిప్రాయాలను ఆలోచనాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థుల నుంచి వచ్చిన ప్రజాభిప్రాయాలను అత్యంత శ్రద్ధగా గమనించిన మంత్రి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దాకా వేగంగా మరియు పారదర్శకంగా తీసుకువచ్చే దిశగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోంది. ప్రతి గ్రామానికి అభివృద్ధి చేరాలి అన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు చేపడుతున్నాం. ప్రతి కుటుంబాన్ని సాధికారత వైపు నడిపించడమే మా లక్ష్యం." కేసలి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజల మధ్యలో పాదయాత్ర నిర్వహించారు. గ్రామస్థులు మంత్రిని పూల దండలతో, పసుపు కుంకుమలతో, మేళతాళాలతో ఘనంగా స్వాగతించారు. ఈ పాదయాత్ర ఒక ప్రజా ప్రభంజనంలా సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రజల్లో ఒక కొత్త ఆశా సంచలనం నెలకొనడంతో, సమగ్ర అభివృద్ధి సాధనకు ఈ కార్యక్రమం నాంది పలికిందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# పలాస జీడీ పప్పుకు జాతీయ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది

- జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్‌కు అభినందించిన రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రికింజరాపు అచ్చెన్నాయుడు
- ఢిల్లీలో పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



పలాస /టెక్కలి (చైతన్యరథం): జిల్లాలో వరి సాగు ప్రత్యామ్నాయంగా అత్యధికంగా అదాయాన్ని రైతుకు సమకూరుస్తున్న వాణిజ్య పంటల్లో జీడి సాగు అత్యంత కీలకమైంది. జిల్లాలోని సముద్ర తీరం వెంబడి, ఏజన్సీ మండలాల్లో సాగు అవుతున్న జీడి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఉంది. నాణ్యతలో రాజీ లేకుంగా వ్యాపారులు ఈ ఉత్పత్తులకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకు వస్తున్నారు. అందు భాగంగానే ఒడీ ఓపీ ఆధ్వర్యాన జీతీయ స్థాయి ఉత్తమ ఉత్పత్తుల్లో స్థానాన్ని దక్కించుకుంది. సోమవారం దిల్లీలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. వాణిజ్య పంటల్లో అత్యంత ప్రధానమైన ఉద్యాన సాగు రైతులకు గౌరవాన్ని తెచ్చిపెడుతుందని అందులో భాగంగానే పలాస జీడి పప్పుకు జాతీయ స్థాయి పురష్కారం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. దిల్లీలో, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అవార్డు అందుకోవడం జిల్లాకు దక్కిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జిల్లాలో జీడి రైతాంగానికి ఈ అవార్డు కొత్త ఉత్సాహన్ని నింపుతుందన్నారు. జీడీ రైతాంగానికి మరిన్ని అవకాశాలు వచ్చేలా ఉద్యావన శాఖ ద్వరా ప్రభుత్వం సహకరిస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# చంద్రబాబుతోనే సుపరిపాలన : కూన

ఆముదాలవలస (చైతన్యరథం): రాష్ట్రంలో సీఎం చంద్రబాబుతోనే సుపరి పాలన సాధ్యమని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. కలివరం గ్రామ పంచాయతీ పీర్‌సాహెబ్‌పేట గ్రామంలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ప్రతి పథకం ద్వారా లబ్ధిచేకూర్చడం జరుగుతుందన్నారు. ఇంటిం టికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి పథకాలను వివరించారు. కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మెట్ట సుజాత, పార్టీ మండల అధ్యక్షుడు నూకరాజు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, నాయకులు తమ్మినేని నాని, అన్నెపు భాస్కర రావు, గొండు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎల్ సీజన్-4 ప్లేయర్స్ ఆక్షన్‌లో ఆల్ రౌండర్స్‌కి డిమాండ్




విశాఖపట్నం (చైతన్యరథం): ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ -4 కోసం నిర్వహించిన ప్లేయర్స్ ఆక్షన్‌లో ఆల్ రౌండర్స్ ను దక్కించుకునేందుకు ఏడు ఫ్రాంచైజీలు గట్టిగానే పోటీపడ్డాయి. వైజాగ్‌లోని ఎ.సి.ఎ-వి.డి.సి.ఎ ఇంటర్ నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 8వ తేదీ ప్రారంభమై ఆగస్టు 23వ తేదీ వరకు జరగబోయే ఏపీఎల్ సీజన్ 4 కోసం సోమవారం నగరంలోని రాడిసన్ బ్లూలో ఏపీఎల్ సీజన్-4 ప్లేయర్స్ ఆక్షన్ జరిగింది. వేలం పక్రియ ప్రారంభం నుంచి ముగింపు వరకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు పర్యవేక్షించారు. ఈసారి వేలంలో నచ్చిన ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ (అక్షర ఎంటర్ ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), భీమవరం బుల్స్ (మార్లిన్ గ్లోబల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్), సింహాద్రి వైజాగ్ లయన్స్ (స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), తుంగభద్ర వారియర్స్ (విజేత సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్), విజయవాడ సన్‌షైనర్స్ (మైత్రి మూవీ మేకర్స్), కాకినాడ కింగ్స్ (ఆర్.కె.స్పోర్ట్స్), అమరావతి రాయల్స్ (అపర్ణా మెరైన్ ఎక్స్ పోర్ట్స్) ఆచితూచి వ్యవహరించాయి. దాదాపు ఈ వేలంలో దాదాపు 520 మంది క్రీడాకారులు వారి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ప్రతి జట్టు 18 మంది ప్లేయర్స్ నుంచి, గరిష్ఠంగా 20 మంది ప్లేయర్లు కొనుగోలు చేసేందుకు పర్సు మనీ రూ.45 లక్షలుగా నిర్ణయించారు. ఇక వేలానికి ముందు ఏడు జట్లు మొత్తంగా ఎనిమిది మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వారిలో జి.హనుమా విహారి (రూ.10 లక్షలు-అమరావతి రాయల్స్), అశ్విన్ హెబ్బర్ (రూ.10లక్షలు-విజయవాడ సన్ షైనర్స్), శైక్ రషీద్ (రూ.10 లక్షలు-రాయల్స్ ఆఫ్ రాయలసీమ), సి.హెచ్. స్టీఫెన్ (రూ.7లక్షలు-తుంగభద్రవారియర్స్), కె.వి.శశికాంత్ (రూ.5లక్షలు-తుంగభద్రవారియర్స్), రికీ భుయ్ (రూ.10.26 లక్షలు-సింహాద్రి వైజాగ్ లయన్స్), కె.ఎస్.భరత్ (రూ.10 లక్షలు- కాకినాడ కింగ్స్), కె.నితీష్ కుమార్‌రెడ్డి (రూ.10 లక్షలు-భీమవరం బుల్స్) వున్నారు. ఏపీఎల్ సీజన్ -4లో మార్కీ ప్లేయర్లుగా అందుబాటులో వున్న పిలా అవినాష్‌ను రాయల్స్ ఆఫ్ రాయలసీమ రూ.11.05 లక్షలకు, పి.వి.సత్యనారాయణరాజును భీమవరం బుల్స్ రూ.9.80లక్షలకు, టి.విజయ్‌ను రూ.7.55 లక్షలకు సింహాద్రి వైజాగా లయన్స్ దక్కించుకున్నాయి.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో రైతులకు ప్రయోజనం ఎమ్మెల్యే యార్లగడ్డ



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): వైసిపి ప్రభుత్వం అనాలోచితంగా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల రైతన్నకి తీరని నష్టం వాటిల్లుతుందని, రైతుల జరగబోయే నష్టాన్ని గమనించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దుచేసి రైతులకు మేలు చేసినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం బాపులపాడు మండలం కానుమోలు, ఆరుగొలను గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి జరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వల్ల రైతులుకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో రైతుల భూముల వివరాలు పొరపాటుగానో, గ్రహ పాటుగానో వేరే వారి పేరు నమోదు అయితే దానిని సరిదిద్దుకునే అవకాశం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం రైతుల భూములు లాక్కునేందుకు ఈ విధమైన దుర్మార్గపు చట్టాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేసి ఖరీఫ్ సీజన్ ను సకాలంలో ప్రారంభించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ప్రజల క్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు.

## తలరాతను మార్చే నేత చంద్రన్న...

# తలకాయలను తొక్కించే రాక్షస నేత జగన్

**●వైఎస్ఆర్పీ పేరును రప్పా రప్పా పార్టీగా మార్చుకోవాలి**

**●మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం**



విజయవాడ (చైతన్యరథం): సకల సౌకర్యాలతో ప్రతి ఒక్కరూ నిండు నూరేళ్లు బ్రతకాలని చంద్రబాబు కోరుకుంటుంటే రప్పా రప్పా అంటూ తలకాయలు నరికి ప్రజల ఆయుష్షును అర్ధాంతరం చేయాలని జగన్ చూస్తున్నాడని జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి రామానాయుడు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అరాచక ప్రవృత్తిని, హింస వాదాన్ని, ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. వైస్సార్సీపీ పార్టీని రప్పా రప్పా పార్టీగా పేరు మార్చుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. గత 5 ఏళ్ళ పాలనలో తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాని జగన్, గంజాయి బ్యాచ్‌ను, బెట్టింగ్ మాఫియాను పరామర్శించేందుకు, వాళ్ళకి విగ్రహాలు పెట్టేందుకు వెళుతున్నాడని విమర్శించారు. ఇలాంటి రాక్షస స్వభావం కలిగిన వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని మంత్రి విమర్శించారు. వీరిని సభ్య సమాజం ఎప్పటికీ క్షమించదన్నారు. పేర్ని నాని నోరు డ్రైనేజ్ లాంటిదన్నారు. ఆయన నోట్లో ఎన్ని లీటర్ల ఫినాయిల్ పోసినా మురికి మాటలే వస్తాయన్నారు. వైసీపీ నేతల నోటి దురుసు, బూతుల వల్లే 11 సీట్లకు దిగజారారు. అయినా వారికి బుద్ధి రాలేదన్నారు. ఈ ధోరణి మార్చుకోకపోతే ఈసారి 11లో ఒక నెంబర్ పోయి 1 మిగులుతుందన్నారు. జగన్ తొలి ఏడాది పింఛను 250 రూపాయలు పెంచితే, చంద్రబాబు అధికారంలోకి రాగానే వృద్దులకు రూ.1000, దివ్యాంగులకు 3వేలు పెంచిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను జగన్ రద్దు చేస్తే, నేడు 210 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2లక్షల 50 వేల మందికి కూటమి ప్రభుత్వం కడుపు నింపుతూ ఉందని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో మొదటి ఏడాది ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. నేడు తొలి ఏడాది 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జగన్ ప్రశ్నార్ధకంగా మార్చిన పోలవరం ప్రాజెక్టును గాడిలో పెట్టామని, విశాఖ ఉక్కును కాపాడుకున్నది కూటమి ప్రభుత్వమే అని రామానాయుడు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండటం జగన్‌కి అస్సలు ఇష్టం లేదన్నారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొడుతూ హింసా వాదాన్ని ప్రోత్సహిస్తూ అశాంతిని, అల జడులను సృష్టిస్తున్న వైకాపాకు గుణపాఠం చెప్పాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. శాంతికాముకులైన తెలుగు ప్రజలు ప్రగతి వైపు పరుగులు తీస్తున్న ప్రభుత్వానికి మళ్లీ మళ్లీ పట్టం కట్టాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

# సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు



రౌతులపూడి (చైతన్యరథం): సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ త్రిసభ్య కమిటీకి సూచించారు. రౌతులపూడి పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ పైలా పైడిరాజు, సభ్యుడు తంటపురెడ్డి అప్పారావు, తెదేపా శ్రేణులు పెదశంఖర్లపూడిలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతుల మన్ననలు పొందాలన్నారు. వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్నది. దాంతో సబ్సిడీపై యంత్రాలు, పరికరాలను అందించాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. మండల నేతలు తమరాల సత్యనారాయణ, ఇతంశెట్టి భాస్కరబాబు, తదితరులు ఎమ్మెల్యేను సత్కరించారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు : ఆదిరెడ్డి

**●రాజమహేంద్రవరం 45,12,15 డివిజన్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 45, 12, 15 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... క్లస్టర్ ఇంచార్జ్ కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, కొల్లి బుజ్జి, మొకమాటి సత్యనారాయణ తదితరులతో కలిసి డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు కొయ్యల రమణ, కిలపర్తి శ్రీను, కొడమల్ల శ్రీనివాస్ తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్ లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఆయా డివిజన్లలో స్థానికంగా ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ పథకాలు ఇస్తామని, అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో పలు పథకాల ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. పేద కుటుంబాలు తమ పిల్లలందరికీ ఉన్నత చదువులు చదివించుకోవాలనే ఆశను సీఎం చంద్రబాబు నెరవేర్చారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్‌రెడ్డి వైఖరితో రాష్ట్రం దివాళా దిశగా చేరుకుందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి రాష్ట్ర ఖజానాను తన సొంత జేబులోకి వేసుకుని పబ్బం గడుపుకున్నారని ధ్వజమెత్తారు.

# రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్న వైసీపీ

- అల్లరిమూకలను పోగుచేసి పరామర్శల అర్థాన్నే మార్చేసిన జగన్
- రప్పా రప్పా నరుకుతామంటూ మాట్లాడటం క్షమించరాని నేరం
- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ళ నరేంద్ర, తెనాలి శ్రావణ్ కుమార్




గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో రౌడీయిజాన్ని వైసీపీ నాయకులు, ఆ పార్టీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి పెంచి పోషిస్తూ ప్రోత్సహిస్తున్నారని టీడీపీ సీనియర్ నేతలు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, తెనాలి శ్రావణ్ కుమార్‌లు వ్యాఖ్యానించారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి నాయకులు రాష్ట్రంలో చనిపోయిన వారిని పరామర్శల పేరుతో అరాచకాలు సృష్టిస్తూ మరికొంతమందిని చంపుతూ... ఇదేమిటని ప్రశ్నిస్తే రప్పా రప్పా నరుకుతామంటూ మాట్లాడటం క్షమించరాని విషయమన్నారు. పరామర్శల పేరుతో జగన్‌రెడ్డి కొంతమంది అల్లరిమూకను పోగుచేసి పరామర్శల అర్థాన్నే మార్చేసి కేవలం తమ పార్టీ ఉనికిని కాపాడుకోవటానికి ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నారు. జగన్‌కి, వైసీపీకి పెద్ద పాలేరునని చెప్పుకునే పేర్ని నాని చీకట్లో ఎందుకు, పట్టపగలే రప్పా రప్పా అనే కార్యక్రమం చేపడతామని ప్రజల్లో భయాందోళనలు కలిగేలాగా నిస్సిగ్గుగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర రాజకీయాలను నేరమయం చేయాలనీ.. రాష్ట్రంలో రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలకు తెరతీయడానికి చూస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటుంటే.. వైసీపీకి ఎం చేయాలో అర్థంకాక మామిడి పండ్లు రైతుల పరామర్శ యాత్ర పేరుతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయిన దగ్గర నుండి పరామర్శల పేరుతో ప్రజలపై దండయాత్రలు చేస్తున్నారని, రైతులను పరామర్శల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు తమ రౌడీ మూకలతో అలజడులు సృష్టిస్తున్నారని అన్నారు. వైసీపీ 5 సం.ల పాలనలో అకాల వర్షాలు, వరదలు వస్తే రైతుల ముఖం చూడని జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోగానే రైతులపై కపట నాటక ప్రేమలు కురిపిస్తున్నాడు. గత ప్రభుత్వం హయాంలో సీఐడీ పోలీసులు సహకారంతో ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర హింసలకు గురిచేసిన సంగతి ప్రజలు మరచిపోలేదని అన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీస్ కమిషనర్ దగ్గరకు వెళ్లి సోషల్ మీడియాలో వైసీపీ వారిపై కేసులు పెట్టాలని చెప్పడం చూస్తే సిగ్గుపడాల్సి వస్తుంది. వైసీపీ హయాంలో ఏ ఒక్కరిపైన అయిన మీ ప్రభుత్వం చర్యల తీసుకున్నారా అంటూ ప్రశ్నించారు. వైసీపీ పార్టీ క్యాంప్ క్లర్క్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన స్క్రిప్ట్ మాత్రమే రోజుకు ఒక్కొక్కరు మీడియాలో మాట్లాడటం పరిపాటిగా మారిపోయింది. జగన్మోహన్ పర్యటనలో కారు కిందపడి సింగయ్య మరణిస్తే లాగి పడేసి చూడకుండానే కిరాతకంగా వెళ్లిపోయిన వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు.

## ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

వినుకొండ (చైతన్యరథం): పట్టణం 23వ వార్డు, కోటనాల్ల బజార్లో మరియు డబ్బా సెంటర్ సోమవారం “సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి ప్రచారం” ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ. ఆంజనేయులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలను కలుసుకున్న జీవీ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించినా...
# జనం కోసం కష్టపడుతున్న సీఎంచంద్రబాబు



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రాన్ని పాలిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వమని, ప్రజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ పథకాలతో పాటు, అభివృద్ధి నిధులు సాధించుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. నాదెండ్ల మండలంలోని నాదెండ్ల, తూబాడు, జంగాలపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ప్రత్తిపాటి, తూబాడులో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైనేజ్‌లు, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. రూ.6 లక్షలతో నాదెండ్ల పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు వేసే మంచినీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయించినా.. ప్రజల సంతోషం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు**

జగన్ దెబ్బకు పూర్తిగా దివాళా తీసిన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏవిధంగా గట్టెక్కిస్తున్నారో, ప్రజల ముఖాల్లో ఆనందం కోసం సంక్షేమపథకాలు ఎలా అమలుచేస్తున్నారో అందరూ ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి తల్లి తన బిడ్డల చదువులకోసం పడే కష్టాన్ని గుర్తించే మంత్రి లోకేశ్ అర్హత కలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం ఆర్థికసాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.

**లిఫ్ట్‌ల నిర్వహణను ప్రైవేట్ సంస్థకు అప్పగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం..**

నియోజకవర్గంలోని 55 లిఫ్ట్ లను సక్రమంగా నిర్వహించేలా ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్న ప్రత్తిపాటి, జనం అభిప్రాయాల ప్రకారమే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే కాలువలు, వాగులను బాగుచేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో చేసిన పొరపాటు ప్రజలు మరలా చేయకూడదని, ముక్కూ.. ముఖం తెలియనివారికి కొందరు ఓటేస్తే, అందరూ నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు.

**చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రానికి మేలన్న పవన్ వ్యాఖ్యలపై ఆలోచించండి**

చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెంది భూములధరలు పెరుగుతాయని, పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించి రైతులు బాగుపడతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## వ్యవసాయ డ్రోన్‌లను అందించిన ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట (చైతన్యరథం): నియోజకవర్గం రొంపిచర్ల మండలం రొంపిచర్ల గ్రామం నందు శ్రీ ప్రసన్నాంజనేయ గ్రూప్ సభ్యులకు అగ్రికిసాన్ డ్రోన్ స్ప్రేయర్‌లను నియోజకవర్గం శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు అందించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార మిషన్ ద్వారా కంది, మినుముల విత్తనాల మినీ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని ఈ డ్రోన్ ద్వారా తక్కువ సమయంలో కేవలం ఎకరాకు ఆరు నుండి పది నిమిషాలలో పురుగుల మందును పిచికారీ చేయొచ్చని తద్వారా పురుగు మరియు తెగుళ్లు నివారణ సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చునని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్లను అందించటం అభినందనీయమని ప్రతిరైతు వీటి వినియోగాన్ని పెంచుకొని ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా డ్రోన్‌ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వ్యవసాయ అధికారులు, రైతులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఒక గొప్పవరం : నక్కా ఆనందబాబు

- రూ.5.22 లక్షల విలువైన చెక్కులు అందజేత



వేమూరు (చైతన్యరథం): పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఒక గొప్పవరమని, అనారోగ్యంతో మంచి వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. సోమవారం నియోజకవర్గానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నక్కా ఆనందబాబు అందజేశారు. మొత్తం రూ.5.22 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

## పేద విద్యార్థుల పాలిట దేవుడు లోకేష్



గుంటూరు (చైతన్యరథం): పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పాలిట దేవుడుగా మంత్రి నారా లోకేష్ నిలుస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు వ్యాఖ్యానించారు. పెండింగ్ ఫీజురియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడాన్ని హర్షిస్తూ సోమవారం గుంటూరులోని లాడ్జ్ సెంటర్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రాయపాటి అమృతరావు మాట్లాడుతూ... జగన్ పెట్టిన పెండింగ్ బకాయిలు సైతం మంత్రి నారా లోకేష్ విడుదల చేయడం పట్ల విద్యార్థి లోకం ఎంతో ఆనందం వ్యక్తం చేస్తుందని, ఏడాది కూటమి పాలనలో రూ.1,388 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయడం అభినందనీయమన్నారు. త్వరలోనే మూడో విడతలో మరో రూ.400 కోట్లు విడుదల చేయటానికి సన్నాహాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువతకు మెరుగైన ఉపాధి, అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయాలను ఒకే చట్టం కిందకి తీసుకురావడం జరుగుతోందన్నారు. విద్యార్థుల పాలిట తాను మేనమామ అంటూనే కంసమామగా మారిపోయాడని, 2019 నుంచి 2024 వరకు విద్యార్థులు, యువత జీవితాలతో చెలగాటం ఆడారని అన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వంపై జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వైసీపీ నాయకుల దుష్ప్రచారాన్ని యువత నమ్మొద్దని అన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అమృతరావు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా పని చేస్తాం




తంబళ్లపల్లె, (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతృప్తిగా ఉందని రోడ్లు,

**రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి**

భవనాలుశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం లభించేలా కృషి చేస్తానన్నారు. సంస్థాగత ఎన్నికల సమయంలో వారు చూపిన నిబద్ధతకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు పార్టీని బలోపేతం చేస్తూ, శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించాలన్నది ఆయన అభిప్రాయమన్నారు. తంబళ్లపల్లి అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి దృఢ సంకల్పానికి ఇది ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆశల్ని నెరవేర్చే దిశగా ప్రతి అడుగు ముందుకు వేస్తామన్నారు.

## ఇంటింటికీ టీడీపీలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, (చైతన్యరథం): నగరంలోని 28వ డివిజన్, 29వ డివిజన్ల నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజల పరిస్థితులు తెలుసుకున్నారు. గడచిన ఏడాదిలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.



# చీమకుర్తిలో సుపరిపాలనలో తొలిఅడుగు



సంతనూతలపాడు, (చైతన్యరథం): చీమకుర్తి పట్టణంలోని రామ్‌నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికీ తెలుగుదేశంలో మంత్రిడోలా బాలవీరాంజనేయస్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో

**పాల్గొన్న మంత్రి డోలా, ఎమ్మెల్యే విజయకుమార్**

చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి మంత్రితో కలిసిఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పురి చల్లమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,యూనిట్ ఇంచార్జి కందిమళ్ల గంగాధరావు సెక్రటరీ శేషయ్య, జనసేన టౌన్ అధ్యక్షుడు తాతినేని రాము, ఉప్పుగుండూరి నాగేశ్వరావు, మద్దినేని హరిబాబు, అబ్బురి శ్రీనివాసరావు, గొల్లపూడి సుబ్బారావు, యద్లపల్లి రాంబ్రహ్మం, గొల్లపూడి కోటేశ్వరరావు,ఈర్ల నారాయణ, కౌన్సెలర్స్ గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, నియోజకవర్గ మహిళ పార్వతి, పాపిరెడ్డి గారు,బీజేపీ అధ్యక్షులు శంకర్, జానీ, రాయపాటి శ్రీనివాసరావు రాయపాటి రాంబాబు, ఉన్నవ సుబ్బారావు, చంద్ర, అనిల్, శ్రీను మండల నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల పరిశీలన

**కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచనలు**

వింజమూరు, (చైతన్యరథం):వింజమూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మాణం అవుతున్న అన్న క్యాంటీన్ ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సోమవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అన్నా క్యాంటీన్ అందుబాటులోకి వస్తే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం రాత్రికి భోజనం పేదలకు అందించవచ్చు అని తెలిపారు. నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పటిష్టంగా నిర్మాణం జరుగుతున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ పక్కన ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జూపల్లి రాజారావు,గువ్వల కృష్ణారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, తిరుపతి ఆచారి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మాల్యాద్రి ఉన్నారు.

## వేమిరెడ్డి దంపతుల గురించి మాట్లాడే అర్హత లేదు

**ప్రసన్న కుమార్‌రెడ్డిపై డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ ఫైర్**

నెల్లూరు, (చైతన్యరథం): అన్నార్తులను ఆదుకుంటూ ఆదర్శ రాజకీయ, సేవా జీవితం గడుపుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి ధంపతుల గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి లేదని నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ పేర్కొన్నారు. వైసీపీలో ఉన్నపుడు వారి చుట్టూ తిరిగి ఇప్పుడు వారిపై అనిల్‌కుమార్‌తో కలిసి అవాకులు చవాకులు మాట్లాడడంారకరమన్నారు. నోరు జారి నల్లపురెడ్డి కుటుంబం పరువు తీయొద్దని హితవు పలికారు.





## వడ్డేపల్లిలో ఇంటింటికీ టీడీపీ

**పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేత మౌర్యరెడ్డి**

సంబేపల్లి, (చైతన్యరథం): దుద్యాల గ్రామం, వడ్డేపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నంరెడ్డి మౌర్యరెడ్డి ఇంటింటికీ తిరిగారు. ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి దుద్యాల గ్రామ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



కనిగిరి, (చైతన్యరథం): ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై జరిగిన సమీక్షలో పాల్గొన్న మంత్రి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

## 1.8 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, నాయకులు**

కురిచేడు, (చైతన్యరథం): కురిచేడు - దేకానకొండ, మర్లపాలెంలో 1.8 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయులు స్వామి, రాష్ట్ర విధ్యుత్ శాఖా మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## దేవరాజుగట్టు ఎస్సీపాలెంలో సుపరిపానలో తొలి అడుగు

**కార్యక్రమలో పాల్గొన్న ఎరిక్సన్‌బాబు**

పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు ఎస్సీపాలెం పరిధిలో సుపరిపాలనలో తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కాకర్లను కలిసిన ఎస్ఐ మాల్యాద్రి

వింజమూరు, (చైతన్యరథం): కొండాపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన, జె మాల్యాద్రి ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండాపురం మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేశ్వరరావు, బొట్లగుంట హరిబాబు, పోలినేని చంద్రబాబు నాయుడు, అల్లిక మధు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.



# తొలి ఏడాదిలోనే సుపరిపాలనను చూపించాం

రాప్తాడు, (చైతన్యరథం): సుపరిపాలన అంటే ఏంటో తొలి ఏడాదిలోనే చూపించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఎవరికైనా పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అన్ని చోట్ల ప్రజలు తమకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు అందుతున్నాయన్నారు. కొందరు భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90శాతంకి పైగా నెరవేర్చామన్నారు. త్వరలో



### ఆలమూరులో ఇంటింటికీ టీడీపీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తారన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం మౌళిక వసతుల కల్పన కూడా లేదన్నారు. తొలి ఏడాదిలోనే రోడ్లు, డ్రైనేజీలు రికార్డు స్థాయిలో నిర్మించామన్నారు. ఇంకా కొన్ని చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని.. వాటిని కూడా త్వరలోనే చేపడతామన్నారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన వినాశనం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళు తున్నారన్నారు. మరోవైపు ఆలమూరు పంచాయతీలో నిన్నటి వరకు సాంకేతిక కారణాలతో సుపరిపాలన కార్యక్రమం అనుకున్నంత ముందుకు సాగలేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య పరిష్కారమైందని.. దీనిపై కేఎస్ఎస్ లు, బూత్ ఇన్ ఛార్జిలు, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జిలు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. నాలుగు రోజుల్లో వందశాతం పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్ లలో 60నుంచి 90శాతం పూర్తి చేశారన్నారు. ఇలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. పార్టీ ఇచ్చిన లక్ష్యాన్ని మరో వారం రోజుల్లో చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# పుట్టపర్తి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

### బాబా శతజయంత్యుత్సవాలకు పుట్టపర్తికి కొత్తశోభ ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె

పుట్టపర్తి, (చైతన్యరథం): నియోజకవర్గంలోని పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారి పల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఇంటింటకీ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీలోని ఐదో వార్డులో 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి సమస్య ఉన్న 5వ వార్డులో త్రాగునీటి పరిష్కారానికి



తక్షణం రూ.3 లక్షల పైగా నిధులతో నూతన బోరును మాజీ మంత్రి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబులేసు చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాయి బాబా 100 వ జయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభను తీసుకొస్తామని తెలిపారు. పుట్టపర్తి బెస్ట్ గేట్ రహదారి నిర్మాణం పనుల కోసం 88 లక్షలు, రూ.75 లక్షలతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బాబా శతజయంతోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కోరామన్నారు. బాబా జయంతి ఏర్పాట్లకు మంత్రులతో జిల్లా అధికారులతో ఓ కమిటీని వేసి అభివృద్ధి పనులు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డాక్టర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పాలన సాగుతోందని పేర్కొన్నారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, ఇంజనీర్ నరసింహమూర్తి, పుట్టపర్తి నాయకులు కన్వీనర్ బోయ రామాంజినేయులు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, ఓబులేసు, బెస్త చలపతి, పిసి గంగన్న, జయప్రకాష్, పుల్లప్ప, సురేష్ చౌదరి, మురళి,కృష్ణ ప్రసాద్,రాంమోహన్ చౌదరి, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టు మడకశిరకు తలమానికం

### అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రైతులు, టీడీపీ నేత తిప్పేస్వామి, సోలార్ పార్క్ సంస్థ ప్రతినిధులు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న 2వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు నియోజకవర్గానికి తలమానికంగా నిలుస్తుందని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన వివరాలపై నియోజకవర్గ రైతులకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని బుళ్లసముద్రం హైవేకి ఆనుకుని ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి అవగాహన సదస్సును ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సదస్సుకు ఇండోసోల్ సంస్థ ప్రతినిధులు, నియోజకవర్గ రైతులు



హాజరయ్యారు. ఇండోసోల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పార్క్ విధానాలు, ప్రయోజనాలపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మడకశిర అభివృద్ధి కోసం ఎంతో సహాయసహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన మన ప్రాంతాన్ని అన్నివిధాలా ముందుకు తీసుకొచ్చేందుకు, మడకశిర నియోజకవర్గ ప్రజల జీవన విధానాన్ని మెరుగుపర్చేందుకు, ఆదాయాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ఆలోచిస్తున్నారని వివరించారు. సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన ఒక్కో రైతుకు ఎకరానికి ఏడాదికి ఎలాంటి పెట్టుబడి లేకుండా రూ.31వేలు ఆదాయం వస్తుందని తెలిపారు. సోలార్ ప్రాజెక్టు వస్తే ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయన్నారు. రైతులకు, వారి భూములకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని, మడకశిర నియోజకవర్గంలోని రైతులందరికీ ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టీడీపీ మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తంబళ్లపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గం కురబలకోట మండలం ఒంటిల్ల దగ్గర హరిజనవాడ లో సుపరిపాలన తొలి అడుగుఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 13వ రోజు బేతంచర్ల పట్టణంలోని 5వ వార్డ్‌లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

### కొండజూటూరులో,,

పాణ్యం, (చైతన్యరథం): కొండజూటూరు గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గౌరు చరిత ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.



## ఆదర్శవంతంగా అనంతపురం అభివద్ధి

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథం): రానున్న నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం నగరాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే దీనిని గాడిలో పెట్టారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాని పరిస్థితుల్లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే 9.50 లక్షల కోట్లు పెట్టుబడులు, 8.50 లక్షలు ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మినేని వేణుగోపాల్, కేశవ నాయుడు,గడ్డం సుబ్రహ్మణ్యం, బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దీన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, యాదవ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు నారాయణస్వామి యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, సరళ, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# విద్వేష ప్రసంగాలకు చరమగీతం పాడండి

**భావప్రకటనా స్వేచ్ఛపై ఆత్మపరిశీలన అవసరం - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ధర్మాసనం ఆదేశం**

విద్వేష ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, అది భావ ప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘించకూడదని స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్య విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ శర్మిష్టా పనోలీపై ఫిర్యాదు చేస్తూ వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

"విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని



కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలి. మేం ఇక్కడ సెన్సార్షిప్ గురించి మాట్లాడలేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందే" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

"ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవేనని స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలి" అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.

# దూరదృష్టితోనే ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

***భారత విదేశాంగ మంత్రి జై శంకర్***



విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగమంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయన్నారు. బాధ్యతాయుతంగా రెండు దేశాలు దానిని కొనసాగించాలన్నారు. ఇటీవల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించిందన్నారు. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోందని పేర్కొన్నారు. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానస సరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించామని చెప్పారు. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం.. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయి." అని జై శంకర్ తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# ప్రభుత్వాన్ని సవాలు చేసేవారితోనే దేశానికి మేలు

***కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు***



బీజేపీలో విలక్షణ నేత, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రజా పరిపాలన క్రమశిక్షణగా సాగాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు. వేయడం అవసరమని అన్నారు. అలా ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు వేసేవారే ఈ సమాజానికి కావాలని అభిప్రాయపడ్డారు. ఒక్కసారి ప్రభుత్వం చేయలేని పనిని కూడా కోర్టు ఉత్తర్వులు చేయిస్తాయన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్లు వేసే కొంతమంది వ్యక్తులు సమాజంలో ఉండాలి. అప్పుడే రాజకీయ నాయకులు క్రమశిక్షణగా వ్యవహరిస్తారు. న్యాయస్థానం ఇచ్చే ఉత్తర్వులు. మంత్రుల నిర్ణయాల కంటే బలమైనవి. కొన్నిసార్లు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయాలు తీసుకోలేరు. అలాంటప్పుడు కోర్టులు ఆదేశాలిస్తే వాటిని ప్రభుత్వాలు తప్పనిసరిగా, తక్షణమే పాటించాల్సి వస్తుంది" అని గడ్కరీ విశ్లేషించారు. గతంలో కొందరు సమాజశ్రేయస్సు కోసం ప్రభుత్వాలతో న్యాయపోరాటం చేశారని కేంద్రమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వారి పోరాటంతో ప్రభుత్వాలు కూడా తలొగ్గి నిర్ణయాలు మార్చుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. 'కోర్టుల్లో కేసులు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు... ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేసేందుకు సమాజానికి ఉన్న శక్తిమంతమైన సాధనం. బాధ్యతాయుత పాలన, ప్రజాప్రయోజనాలను పరిరక్షించడం కోసం న్యాయవ్యవస్థను సమర్థంగా ఉపయోగించుకోవాలి" అని గడ్కరీ సూచించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# భాగస్వామి సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణించొచ్చు

**- వివాహబంధం ఎలా ఉందనేదానికి అదే రుజువు**

**- విడాకుల కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

భార్యాభర్తల విడాకుల కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణించొచ్చని వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్స్ స్పష్టం చేస్తాయని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పంజాబ్ హరియాణా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును కోర్టు పక్కనబెట్టింది. అసలేంటి కేసు.. పంజాబ్లోని బకండాకు చెందిన ఓ వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. తన పట్ల భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపించిన ఆయన.. అందుకు సాక్ష్యంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణల రికార్డులను సమర్పించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ ఆమె పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించారు.

తన సమ్మతి లేకుండా, తనకు తెలియకుండా ఆ సంభాషణలను రికార్డ్ చేశారని.. వాటిని సాక్ష్యంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లేనని వాదించారు. ఆమె అభ్యర్థనను అంగీకరించిన హైకోర్టు.. ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేసింది. "భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన సీక్రెట్ రికార్డింగులను సాక్ష్యాలుగా పరిగణిస్తే.. వైవాహిక బంధాలు ప్రమాదంలో పడుతాయని, భాగస్వాములపై నిఘా పెట్టడాన్ని ప్రోత్సహించినట్లు అవుతుందని కొందరు వాదిస్తున్నారు. కానీ, ఆ వాదన సమర్థనీయమైనదని మేం భావించలేదు. ఒకరిపై ఒకరు నిఘా పెట్టే పరిస్థితికి వచ్చారంటే.. వారి మధ్య వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చు. పరస్పరం విశ్వాసం లేదని స్పష్టమవుతోంది. అందుకే ఆ రికార్డింగ్స్‌ను సాక్ష్యాలుగా పరిగణించుకోవచ్చు" అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం.. ఈ విడాకుల కేసులో ట్రయల్ కోర్టు తమ విచారణ కొనసాగించొచ్చని తెలిపింది.

# నేటి నుంచి భారత్, అమెరికాల మధ్య

***వాణిజ్య ఒప్పందాలపై వాషింగ్‌టన్‌లో చర్చలు***



ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం భారత్, అమెరికా మధ్య వాషింగ్‌టన్‌లో నేటి నుంచి మరో విడత చర్చలు మొదలుకానున్నాయి. ఇప్పటికే భారత వాణిజ్యశాఖ అధికారులతో కూడిన ఓ బృందం అక్కడికి చేరుకొంది. ఇక దీనిలో చీఫ్ నెగోషియేటర్‌గా వ్యవహరిస్తున్న వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాత్రం బుధవారం ఈ బృందంతో చేరనున్నారు. నాలుగు రోజులపాటు జరగనున్న ఈ కీలక చర్చలు గురువారం ముగుస్తాయి. వ్యవసాయం, ఆటోమొబైల్ వంటి రంగాల్లో నెలకొన్న చిక్కుముడులను తొలగించడానికి ఇరు దేశాలకు చెందిన బృందాలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కూడా అదనపు టారిఫ్‌ల అమలును వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆగస్టు 1వ తేదీ వరకు పలు దేశాలకు గడువును పొడిగించింది. భారత్ ఈ చర్చల్లో పూర్తి స్థాయి ద్వైపాక్షిక్ష వాణిజ్య ఒప్పందం కోసం. ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఆగస్టు నాటికి దీనిలో తొలివిడత డీల్‌ను కుదుర్చుకోవాలని.. ఆ తర్వాత కూడా చర్చలను కొనసాగించి పూర్తి స్థాయి ఒప్పందానికి రావాలని ప్రయత్నిస్తోంది. భారత్ వ్యవసాయం, పాల ఉత్పత్తుల విషయంలో అమెరికాకు టారిఫ్‌ల్లో రాయితీలు ఇవ్వడానికి ఇష్టపడటంలేదు. అసలు భారత్ ఈ రంగాల్లో ఏ దేశానికి ఎలాంటి రాయితీలు కల్పించలేదు. మరోవైపు 26 శాతం టారిఫ్‌లను అమెరికా తొలగించాలని కూడా బలంగా కోరుతోంది.

# తిరిగొస్తున్న శుభాంశు శుక్లా

**నేటి మధ్యాహ్నం 3గంటలకు భూమిపైకి**

**విద్యార్థుల కోసం శుభాంశు వీడియో**



యాక్సియం-4 మిషన్లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (బీఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు మరికొన్ని గంటల్లో భూమి మీదకు రానున్నారు. అంతరిక్ష కేంద్రంతో శుభాంశు బృందాన్ని తీసుకువస్తున్న 'డ్రాగన్' వ్యోమనౌక ఆనాకింగ్ ప్రక్రియ విజయవంతమైంది. ఇక పలు విన్యాసాల అనంతరం భూవాతావరణంలోకి ప్రవేశిస్తుంది. ఈ వ్యోమనౌక దాదాపు 21 గంటల పాటు ప్రయాణించి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరానికి చేరువలో సముద్ర జలాల్లో దిగుతుంది. అనంతరం వారిని అక్కడి నుంచి క్వారంటైన్‌కు తరలిస్తారు. దాదాపు వారం రోజుల పాటు వ్యోమగాములు ఫ్లైట్ సర్జన్ పర్యవేక్షణలో ఉంటారు. యాక్సియం-4 మిషన్లో భాగంగా శుభాంశు బృందం గత నెల 25న నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. 28 గంటల ప్రయాణం అనంతరం 'ఐఎస్ఎస్'లోకి ప్రవేశించింది. వీరి బృందం దాదాపు 18 రోజుల పాటు పలు ప్రయోగాలు చేసింది. ప్రయోగాల్లో భాగంగా వ్యోమగాముల బృందం తమ మానసిక ఆరోగ్యంపై అధ్యయనం నిర్వహించింది. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై శుక్లా అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణవ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను భారత విద్యార్థుల కోసం రూపొందించారు.

# ఇండోనేసియాలో భారీ భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.9గా నమోదు - సునామీ భయం లేదన్న బీఎంకేజీ



ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.9గా నమోదైంది. తువాల్ నగరానికి 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రమున్నట్టు గుర్తించారు. అయితే సునామీ వచ్చే అవకాశాలు లేవని ప్రభుత్వ వాతావరణ, జియోఫిజిక్స్ సంస్థ 'బీఎంకేజీ' వెల్లడించింది. పశ్చిమ ఇండోనేసియాలో మధ్యాహ్నం 12:49 గంటల సమయంలో భూకంపం సంభవించినట్టు తెలుస్తోంది. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు ఇప్పటికే రంగంలోకి దిగి, సహాయక చర్యలు ప్రారంభించాయి. అనేక ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని.. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 27 కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియాను భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వెంటాడుతూనే ఉంటాయి. 'రింగ్ ఆఫ్ ఫైర్'గా పిలిచే అగ్నిపర్వతాల జోన్‌లో ఈ ప్రాంతం ఉంటుంది. 2021లో ఇండోనేసియాలో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపంవల్ల 100మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. 2018లో ఆ దేశంలోని పాలూ ప్రాంతంలో 7.5 తీవ్రతతో సంభవించిన భూకంపం.. ఆ తరువాత వచ్చిన సునామీ కారణంగా 2,200 మందికి పైగా మృతి చెందారు. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పడిన భూకంపంతో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ అనేక దేశాల్లో తీవ్ర విషాదం నింపింది. ఒక్క ఇండోనేషియాలోనే దాదాపు 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

# భారత కార్మికులకు రష్యా ఉపాధి

### - పది లక్షలమందికి అవకాశం ఉండొచ్చని అంచనా



దేశంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికశక్తి కొరతను అధిగమించేందుకు భారత్‌వైపు రష్యా దృష్టి సారించింది. దాంతో ఈ ఏడాది చివరినాటికి 10 లక్షలమంది నైపుణ్యం కలిగిన భారత కార్మికులకు రష్యా ఉపాధి కల్పించనున్నట్టు తెలుస్తోంది. అలాగే ఆ దేశంలో యాకటెరిన్‌బర్గ్‌లో ఒక కొత్త కాన్సులేట్ జనరల్ ప్రారంభం కానుంది. ఇది వలస కార్మికుల అంశాలను పరిశీలించనుంది. ఈ విషయాన్ని ఉరల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చీఫ్ అండ్రీ బెసెడిన్ ఓ మీడియా సంస్థకు వెల్లడించారు. రష్యాలోని ఉరల్ పర్వతాలకు సమీపంలోని యాకటెరిన్‌బర్గ్ ప్రాంతం భారీ పరిశ్రమలకు నిలయంగా ఉంది. అక్కడ మిలిటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ కూడా ఉంది. ఈ పారిశ్రామిక సంస్థలు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని బెసెడిన్ అన్నారు. మన దేశంతోపాటు శ్రీలంక, ఉత్తరకొరియానుంచి కార్మికులను రప్పించేందుకు రష్యా ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రక్రియలో కొన్ని సమస్యలు ఉన్నాయని భావిస్తోంది. 2024నుంచి రష్యా సంస్థల్లో పనిచేసేందుకు భారత్‌నుంచి వలస కార్మికులు రావడం ప్రారంభమైంది. రష్యా కార్మికశాఖ అంచనా ప్రకారం.. 2030నాటికి ఆ దేశంలో కార్మిక శక్తి కొరత 3.1 మిలియన్లుగా ఉండనుంది. ఈ క్రమంలోనే విదేశీ కార్మికులను ఆహ్వానిస్తోంది.

# పుతిన్‌పై ట్రంప్ ఫైర్

### పగలు చిలక పలుకులు.. రాత్రి బాంబు దాడులంటూ వ్యాఖ్య



ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా తోసిపుచ్చింది. దీంతో ఆగ్రహించిన అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై మరోసారి మండిపడ్డారు. ఆయన తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్న ట్రంప్.. మాస్కోపై ఆంక్షలకు సిద్ధమయ్యారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఆయుధాలను అందించేందుకు అంగీకరించారు. "ఆయన (పుతిన్) ఉద్దేశమేంటో అర్థమవుతోంది. పగలు ఆయన చాలా అందంగా మాట్లాడుతారు. రాత్రయితే ప్రజలపై బాంబులతో విరుచుకుపడుతారు. అలాంటి ప్రవర్తన మాకు నచ్చట్లేదు" అని ట్రంప్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మాస్కోపై ఆంక్షల విధించే అంశాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. "రష్యాపై కొత్త, కఠిన ఆంక్షలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దీనిపై ఏంచేద్దామో సోమవారం (అమెరికా కాలమానం ప్రకారం) చూద్దాం" అని అన్నారు. కాగా.. మాస్కోపై ఆంక్షల కోసం ఓ ద్వైపాక్షిక బిల్లును యూఎస్ సెనెటర్లు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రష్యాకు సాయం చేసే దేశాలపై 500శాతం టారిఫ్‌లు విధించేలా ఈ బిల్లును రూపొందించినట్టు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ తెలిపారు.

**ఉక్రెయిన్‌కు ఆయుధాలు..**

మరోవైపు, రష్యాతో సుదీర్ఘంగా పోరాటం చేస్తోన్న ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలు అందించేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కీవ్‌కు పంపించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి ఆ దేశానికి చాలా అత్యవసరమన్నారు. అయితే, ఎన్ని ఆయుధాలను పంపిస్తామన్న విషయాన్ని మాత్రం ఆయన చెప్పలేదు. ఉక్రెయిన్‌కు కీలక ఆయుధాల సరఫరాను నిలిపివేస్తామని ఇటీవల ప్రకటించిన ట్రంప్.. కొద్ది రోజులకే తన నిర్ణయాన్ని మార్చుకున్న సంగతి తెలిసిందే. ఆ దేశానికి రక్షణాత్మక ఆయుధ వ్యవస్థలను అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ ఆయుధాలను తాము ఉచితంగా ఇవ్వబోమని తెలిపారు. వీటికి 100శాతం చెల్లింపులు జరుగుతాయని, మేం వ్యాపారం చేస్తామని స్పష్టం చేశారు.



# పట్టాలపై విమానం!

### - హైస్పీడ్ రైలును ఆవిష్కరించిన చైనా
### - గంటకు 600కి.మీ ప్రయాణ వేగం

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుండే చైనా సరికొత్త ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. గత కొన్నేళ్లుగా హైస్పీడ్ రైలు నెట్వర్క్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించిన బీజింగ్.. తాజాగా విమానంతో పోటీపడే ఓ సరికొత్త రైలును పరిచయం చేసింది. గంటకు అత్యధికంగా 600 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల రైలును ఇటీవల ఓ కార్యక్రమంలో ఆవిష్కరించింది. బీజింగ్‌లో జరిగిన 17వ మోడ్రన్ రైల్వేస్ ఎగ్జిబిషన్‌లో సరికొత్త మ్యాగ్లెవ్ మోడల్ రైలును చైనా ప్రదర్శించింది. ఈ ట్రైన్ కేవలం 7 సెకన్లలోనే 600 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని అధికారులు వెల్లడించారు. ఇది అందుబాటులోకి వస్తే బీజింగ్‌నుంచి షాంఘై మధ్య ఉన్న 1200 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 150 నిమిషాల్లో చేరుకుంటుందని వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రయాణానికి 5.30 గంటలు పడుతోంది.

మ్యాగ్నెటిక్ లెవిటేషన్ టెక్నాలజీతో నడిచే ఈ రైలు విమానాల వేగంతో పోటీపడగలదు. ఈ సాంకేతికత వ్యతిరేక అయస్కాంత క్షేత్రాలను ఉపయోగించుకొని.. ట్రాక్‌నుంచి రైలును పైకి లేపడానికి సాయపడుతుంది. అప్పుడు ఫ్రిక్షన్ తగ్గి రైలు నిశ్శబ్దంగా, వేగంగా వెళ్లగలుతుందని బీజింగ్ అధికారులు వెల్లడించారు. ఇది వినియోగంలోకి వస్తే ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ ఏడాది జూన్‌లో దీన్ని పరీక్షించారు. ఈ రైలు బరువు 11 టన్నులు. చూడటానికి చాలా నాజూగ్గా బుల్లెట్ షేప్ ముక్కుతో ఉంది.

ప్రస్తుతం చైనాలోని హైస్పీడ్ రైలు వ్యవస్థ అతిపెద్దది. గతేడాది చివరినాటికి మొత్తం 48వేల కిలోమీటర్లకు విస్తరించింది. ఈ ఏడాది దీన్ని 50వేల కిలోమీటర్లకు పెంచాలని బీజింగ్ లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు హైస్పీడ్ రైళ్ల అభివృద్ధిలోనూ దూసుకెళ్తోంది. ఇప్పటికే సీఆర్450 బుల్లెట్ రైలును ఆవిష్కరించింది. ఇది గంటకు 450 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించగలదు.

# సెలవుపై సైమా వాజెద్

### అవినీతి ఆరోపణల నేపథ్యంలో డబ్ల్యుహెచ్‌వో చర్య
### బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు మరో షాక్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో షాక్ తగిలింది.. ప్రపంచ ఆరోగ్య సంస్థలో విధులు నిర్వర్తిస్తోన్న ఆమె కుమార్తె సైమా వాజెద్ సెలవుపై వెళ్లారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆమెపై అవినీతి కేసులు నమోదు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. సైమా వాజెద్ డబ్ల్యూహెచ్‌వో ఆగ్నేయాసియా ప్రాంత రీజినల్ డైరెక్టర్‌గా ఉన్నారు. ప్రస్తుతం ఆమె సెలవులో ఉన్నారని మీడియా అడిగిన ప్రశ్నకు డబ్ల్యూహెచ్‌ఓ నుంచి స్పందన వచ్చింది. ఈ వ్యవహారంపై మరిన్ని వివరాలు వెల్లడించడానికి నిరాకరించింది. ఆగ్నేయ ఆసియా ప్రాంత రీజినల్ కార్యాలయం ఢిల్లీలో ఉంది. సైమా స్థానంలో డాక్టర్ కేథరినా బోహ్మె తాత్కాలిక బాధ్యతలు తీసుకోనున్నారు. బంగ్లాదేశ్‌లోని అవినీతి నిరోధక కమిషన్.. సైమాపై అధికార దుర్వినియోగం, మోసం, ఫోర్జరీ అభియోగాలు మోపింది. ఈక్రమంలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్యలు చేపట్టింది.

విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠంనుంచి దిగిపోయిన షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను వీడి గతేడాది ఆగస్టు 5నుంచి భారత్‌లో తలదాచుకుంటున్నారు. నిరసనల సమయంలో ఆమె పార్టీ అవామీ లీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారి ప్రార్థనా మందిరాలపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. ఈ అల్లర్లలో వందలమంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. దీంతో యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదు చేశారు. ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష వేసింది. కోర్టు ధిక్కరణ కేసులో ఈ తీర్పు వెలువరించింది. అలాగే ఆమెను స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో.. ఈ షాక్ తగిలింది. సైమా వాజెద్ అంశంపై బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ ప్రెస్ సెక్రటరీ షఫీఖుల్ అలామ్ స్పందించారు. డబ్ల్యూహెచ్‌ఓ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వెల్లడించారు.

# ముగిసిన ఏపీఎల్ వేలం



విశాఖపట్నం: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ 4 కోసం విశాఖపట్నంలోని ఓ హోటల్ లో సోమవారం జరిగిన ఆటగాళ్ల వేలం ప్రక్రియ ముగిసింది. ఈసారి వేలంలో ఏడు జట్లు బరిలోకి దిగాయి. అవి రాయల్స్ ఆఫ్ రాయలసీమ, భీమవరం బుల్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, తుంగభద్ర వారియర్స్, విజయవాడ సన్‌షైనర్స్, కాకినాడ కింగ్స్, అమరావతి రాయల్స్. దాదాపు 500 మంది క్రీడాకారులు వేలంలోకి వచ్చారు. ఒక జట్టులో గరిష్ఠంగా 20 మందిని, కనిష్ఠంగా 18 మందిని తీసుకోవచ్చు. ఒక్కో గ్రూపు గరిష్ఠంగా రూ.45 లక్షలు ఖర్చు చేయొచ్చు.

ఇక వేలానికి ముందు ఏడు జట్లు మొత్తంగా ఎనిమిది మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వారిలో కేఎస్ భరత్ (కాకినాడ కింగ్స్), నితీశ్ కుమార్ రెడ్డి (భీమవరం బుల్స్), హనుమ విహారి (అమరావతి రాయల్స్), రికీ భుయ్ (సింహాద్రి వైజాగ్ లయన్స్), షేక్ రషీద్ (రాయల్స్ ఆఫ్ రాయలసీమ), అశ్విన్ హెబ్బార్ (విజయవాడ సన్‌షైనర్స్), శశికాంత్, స్టీఫెన్ (తుంగభద్ర వారియర్స్) ఉన్నారు.

### ఎలంలో ఎవరెంత ధర పలికారంటే? (రూ.2 లక్షలకు పైబడిన)

**పైల అవినాశ్ - రూ.11.5 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)**
**పీవీ సత్యనారాయణ రాజు -రూ.9.8 లక్షలు (భీమవరం బుల్స్)**
**త్రిపురాన విజయ్ - రూ.7.55 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)**
**సౌరభ్ కుమార్ -రూ.8.8 లక్షలు (తుంగభద్ర వారియర్స్)**
**వై. పృథ్వీరాజ్ - రూ.8.05 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)**
**జి.మనీష్ - 73.45 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**ఎం. ధీరజ్ కుమార్ రూ.6.5 లక్షలు (విజయవాడ సన్రైనర్స్)**
**పి. తపస్వి - రూ.5.3 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**బి. వినయ్ కుమార్ -?7.5 లక్షలు (అమరావతి రాయల్స్)**
**కె. కరణ్ శిందే - రూ.3.5 లక్షలు (అమరావతి రాయల్స్)**
**ఎం.వంశీ కృష్ణ - రూ.6.5 లక్షలు (విజయవాడ సన్రైనర్స్)**
**పి. గిరినాథ్ రెడ్డి - రూ.10.5 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)**
**బి. యశ్వంత్ - రూ.6.5 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)**
**ఎస్ఓఎన్ వర ప్రసాద్ -రూ.9.5 లక్షలు (అమరావతి రాయల్స్)**
**ఎ. లలిత్ మోహన్ -రూ.3.25 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)**
**కేపీ సాయి రాహుల్ -రూ.4.75 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**కె. సుదర్శన్ - రూ.3.25 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**ఎం.హరి శంకర్ రెడ్డి - రూ.4.5 లక్షలు (భీమవరం బుల్స్)**
**ఎం.హేమంత్ రెడ్డి - రూ.8.5 లక్షలు (భీమవరం బుల్స్)**
**ఎస్. ధ్రువ కుమార్ రెడ్డి - రూ.3 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)**
**టి. వరుణ్ సాత్విక్ - రూ.2.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)**
**కె.హనీశ్ వీర రెడ్డి - రూ.4.2 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)**
**ఎం. అభిషేక్ రెడ్డి - రూ.4.4 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)**
**సీఆర్ జ్ఞానేశ్వర్ - రూ.4.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)**
**జి. రోహిత్ - రూ.4.8 లక్షలు (తుంగభద్ర వారియర్స్)**
**డీబీ ప్రశాంత్ కుమార్ - రూ.2.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)**
**షేక్ కమరుద్దీన్ - రూ.5.2 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**జె సాకేత్ రామ్ - రూ.2.2 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)**
**వై.వాసు - రూ.2.2 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)**
**ఎన్హెచ్ శ్రీనివాస్ - రూ.2 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**కేఎస్ఎన్ రాజు - రూ.2.2 లక్షలు (విజయవాడ సన్రైనర్స్)**
**కె.మహీప్ కుమార్ రూ.3.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)**
**ఎస్. ఆశిష్ -రూ.2.6 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)**
**ఎస్పీ రాహుల్ - రూ.3 లక్షలు (అమరావతి రాయల్స్)**
**గిరీశ్ కుమార్ రెడ్డి - రూ.2.2 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)**
**-లెఖాజ్ రెడ్డి - రూ.2.4 లక్షలు (కాకినాడ కింగ్స్)**
**పి. పాండురంగ రాజు రూ.2 లక్షలు (అమరావతి రాయల్స్)**

# పోరాడి ఓడిన ఇండియా

**మూడో టెస్ట్‌లో 22 పరుగులతో ఇంగ్లాండ్ విజయం - చివరి వరకూ నిలడిన జడేజా**



లార్డ్స్: ప్రతిష్ఠాత్మక లార్డ్స్ స్టేడియంలో ఇంగ్లాండ్ జరిగిన మూడో టెస్టులో భారత్ పోరాడి ఓడింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 22 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 199 పరుగుల లక్ష్యఛేదనలో. 58/4తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన గిల్ సేన 170 రన్‌లకు ఆలౌటైంది. రవీంద్ర జడేజా (61 నాటౌట్: 181 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) గొప్పగా పోరాడి జట్టును గెలుపు అంచుల వరకు తీసుకొచ్చాడు. మహ్మద్ సిరాజ్ (4: 30 బంతుల్లో) పదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, బెన్ స్టోక్స్ 3, బ్రైడన్ కార్స్ 2, క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది.

### 82 పరుగులకే 7 వికెట్లు

నాలుగో రోజే యశస్వి జైస్వాల్ (0), కరుణ్ నాయర్ (14), శుభ్‌మన్ గిల్ (6), ఆకాశ్ దీప్ (1) పెవిలియను చేరగా.. ఐదో రోజు ఆటలో తొలి గంటలోనే భారత్ మూడు వికెట్లు కోల్పోయింది. రిషబ్ పంత్ (9: 12 బంతుల్లో 2 ఫోర్లు)ని ఆర్చర్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. 33 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో ఆటను మొదలు పెట్టిన కేఎల్ రాహుల్ మరో ఆరు పరుగులు చేసి బెన్ స్టోక్స్ బౌలింగ్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. తర్వాత ఓవర్లోనే వాషింగ్టన్ సుందర్ (0)..ఆర్చర్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చాడు. దీంతో భారత్ 82 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో జడేజా, నితీశ్ రెడ్డి భారత్‌ను ఆదుకునే ప్రయత్నం చేశారు. నితీశ్‌ని క్రిస్ వోక్స్ ఔట్ చేయటంతో 30 పరుగుల భాగస్వామ్యానికి (90 బంతుల్లో) తెరపడింది. ఈ క్రమంలోనే 112/8తో భారత్ లంచ్‌కు వెళ్లింది.

### ఆఖర్లో ఉత్కంఠ

లంచ్ తర్వాత బుమ్రా (5, 54 బంతుల్లో 1 ఫోర్) సపోర్ట్‌తో జడేజా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ జోడీని విడదీయడానికి ఇంగ్లాండ్ పేసర్లు చెమటోడ్చారు. బుమ్రా ఇంగ్లాండ్ పేసర్లకు అవకాశం ఇవ్వకుండా వికెట్ కాపాడుకున్నాడు. మరో ఎండ్‌లో జడేజా నిలకడగా సింగిల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించాడు. అయితే, బుమ్రాను స్టోక్స్ ఔట్ చేయడంతో 35 పరుగుల (131 బంతుల్లో) భాగస్వామ్యానికి తెరపడింది. ఈ క్రమంలో మ్యాచ్ ఫలితం తేలుతుందేమోనని సెషన్‌ను అర గంట పొడగించారు. కానీ, సిరాజ్.. సహకారంతో భారత్‌ను జడేజా ముందుకు నడిపించాడు. స్టోక్స్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి జడేజా అర్ధ శతకం (150 బంతుల్లో) అందుకున్నాడు. కాసేపటికి టీ విరామం ప్రకటించారు. చివరి సెషన్‌లో భారత్ విజయానికి 30 పరుగులు అవసరమైన దశలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో భారత బ్యాటర్లపై ఇంగ్లాండ్ ఒత్తిడి పెంచింది. బషీర్ బౌలింగ్లో సిరాజ్ బౌల్డ్ అవటంతో భారత్ పదో వికెట్ కోల్పోయింది.

# సిరాజ్‌కు జరిమానా, ఖాతాలో ఒక డీ మెరిట్ పాయింట్




లార్డ్స్: లార్డ్స్ టెస్టులో దూకుడుగా వ్యవహరించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జరిమానా విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ ఫీజులె 15 శాతం జరిమానా, విధంచటమే కాకుండా, అతడి ఖాతాలో ఓ డీ మెరిట్ పాయింట్‌ను చేర్చింది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం అభ్యంతరకరంగా ప్రవర్తించడం, అభ్యంతరకర భాషను వినియోగించడం, బ్యాటర్ ఔటై వెళ్తున్నప్పుడు దూకుడుగా వ్యవహరించడం అపరాధం.. అని ఐసీసీ పేర్కొంది. మూడో టెస్ట్‌లో బెన్ డకెట్ ఔటైన క్రమంలో సిరాజ్ దూకుడుగా వ్యవహరించాడు. దీంతో అతడికి జరిమానాతోపాటు డీమెరిట్ పాయింట్‌ను ఐసీసీ విధించింది. గత 24 నెలల వ్యవధిలో సిరాజ్ చేసిన రెండో తప్పిదమిది. దీంతో ప్రస్తుతం అతడి ఖాతాలో రెండు డీ మెరిట్ పాయింట్లు ఉన్నాయి. రెండు సంవత్సరాల్లో ఆటగాడి ఖాతాలో 4 అంతకంటే ఎక్కువ డీ మెరిట్ పాయింట్లు ఉంటే అవి సస్పెన్షన్ పాయింట్లుగా మారతాయి. మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

### అంపైరింగ్‌పై కుంబ్లే ఫైర్

మహ్మద్ సిరాజ్ బౌలింగ్లో ఇంగ్లాండ్ బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. అయితే జో రూట్‌కు కాస్త అదృష్టం కలిసొచ్చింది. సిరాజ్ వేసిన అద్భుతమైన బంతిని ఆడలేకపోవడంతో రూట్ ప్యాడ్లకు తాకింది. సిరాజ్ అప్పీలు చేసినా ఫీల్డ్ అంపైర్ రీఫెల్ మాత్రం నాటౌట్ ఇచ్చాడు. డీఆర్ఎస్ తీసుకున్నా.. అక్కడ అంపైర్స్ కాల్ రావడంతో భారత శిబిరం తీవ్ర నిరాశకు గురైంది. ఈ సిరీస్‌లో అంపైరింగ్‌పై ఇప్పటికే పలు విమర్శలు రాగా.. తాజాగా భారత మాజీ ఆటగాడు అనిల్ కుంబ్లే కూడా అంపైర్ రీఫెల్‌పై అసహనం వ్యక్తంచేశాడు. ఆ బంతిని చూస్తే స్టంప్‌ను మిస్ అవుతున్నట్లు అనిపించనేలేదు. చాలా దగ్గరగా ఉంది. అయినా అంపైర్ నాటౌట్ ఇచ్చాడని తప్పుపట్టాడు.

# మేజర్ లీగ్ క్రికెట్ విజేత ఎంఐ న్యూయార్క్

అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీ విజేతగా ఎంఐ న్యూయార్క్ నిలిచింది. ఫైనల్లో వాషింగ్టన్ ఫ్రీడమ్ పై ఐదు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూయార్క్ 180/7 స్కోరు చేసింది. డికాక్ (77) హాఫ్ సెంచరీ చేశాడు. అనంతరం లక్ష్య ఛేదనలో వాషింగ్టన్ ఐదు వికెట్ల నష్టానికి 175 పరుగులు మాత్రమే చేయగలిగింది.

### రచిన్, ఫిలిప్స్ రాణించినా..

భారీ లక్ష్య ఛేదనలో వాషింగ్టన్‌కు తొలి బంతిలోనే షాక్ తగిలింది. ముంబయి బౌలర్ బౌల్ట్ వేసిన బంతిని ఆడబోయిన ఓపెనర్ మిచెల్ ఓవెన్ (0) మోనాంక్ పటేలు క్యాచ్ ఇచ్చాడు. అనంతరం వచ్చిన ఆండ్రీస్ గౌస్ (0)ను కూడా బౌల్ట్ పెవిలియన్‌కు చేర్చాడు. ఈసారి పొలార్డ్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. అయితే, రచిన్ రవీంద్ర (70), జాక్ ఎడ్వర్డ్స్ (33) మూడో వికెట్‌కు 45 బంతుల్లోనే 84 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించారు. ఎడ్వర్డ్స్ ఔటైనప్పటికీ గ్లెన్ ఫిలిప్స్ (48)తో కలిసి రచిన్ 46 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. రచిన్ ఔటయ్యాక వచ్చిన గ్లెన్ మ్యాక్సెవెల్ (15) వేగంగా ఆడలేకపోయాడు. కీలక సమయంలో ఔటై నిరాశపరిచాడు. చివరి ఓవర్లో 12 పరుగులు అవసరమైన క్రమంలో గ్లెన్ ఫిలిప్స్ కేవలం ఒక్క బంతిని ఆడే అవకాశం మాత్రమే వచ్చింది. దానికి ఓ సింగిల్ కొట్టాడు. భారీ హిట్టర్ మ్యాక్సీ విఫలం కావడమే వాషింగ్టన్ ఓటమికి ప్రధాన కారణం. న్యూయార్క్ బౌలర్లలో బౌల్ట్ 2, రుషి ఉగార్కర్ 2, కెంజిగె ఒక వికెట్ తీశారు.

### డికాక్ సూపర్ ఇన్నింగ్స్

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూయార్క్‌కు భలే ఆరంభం దక్కింది. తొలి వికెట్‌కు మోనాంక్ పటేల్ (28)తో కలిసి డికాక్ 72 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఆ తర్వాత తేజిందర్(14) త్వరగా ఔటైనప్పటికీ.. పూరన్ (21)తో కలిసి డికాక్ ఇన్నింగ్స్‌ను ముందుకుతీసుకెళ్లాడు. ఈక్రమంలో అర్ధశతకం పూర్తి చేశాడు. వాషింగ్టన్ బౌలర్లు విజృంభించి డికాక్ (77)తో పాటు పొలార్డ్ (0), బ్రాస్వెల్ (4),




ట్రిస్టన్ లూస్ (2) వికెట్లను పడగొట్టారు. అయితే, కున్వార్జోత్ సింగ్ (22లి) ఆఖర్లో దూకుడుగా ఆడి జట్టు స్కోరు 180కి చేర్చాడు. వాషింగ్టన్ బౌలర్లు లాకీ ఫెర్గూసన్ 3.. నేత్రావల్కర్, మ్యాక్స్ వెల్, జాక్ ఎడ్వర్డ్స్, హొలాండ్ తలో వికెట్ తీశారు.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 15 జూలై 2025


# నటి సరోజాదేవి కన్నుమూత

- ఎన్టీఆర్, ఎంజీఆర్‌లతో హిట్లిచ్చిన నటి
- కళాసేవకుగాను పద్మభూషణ్ పురస్కారం
- చెరపలేని రికార్డులు సృష్టించిన గొప్ప నటి
- జ్ఞాపకాలను తలచుకుంటూ సినీ ప్రపంచం నివాళి
- పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం



సీనియర్ నటి, పద్మభూషణ్ గ్రహీత బి.సరోజాదేవి (87) బెంగళూరులోని తన నివాసంలో సోమవారం తుదిశ్వాస విడిచారు. తెలుగు, కన్నడ, తమిళ సినిమాల్లో సరోజాదేవి ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. 1938లో కర్ణాటకలో జన్మించిన సరోజాదేవి 13 ఏళ్ల వయసుకే ఇండస్ట్రీకి వచ్చారు. 200కు పైగా సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు. 1955లో 'మహాకవి కాళిదాస' అనే కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు సరోజాదేవి. 'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో అవకాశం వచ్చింది. దీనికంటే ముందే పాండురంగ మహత్యం, భూకైలాస్ విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకృష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991)వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు. 1955 నుంచి 1984 మధ్య 29ఏళ్ల పాటు వరుసగా 161 సినిమాల్లో లీడ్ రోల్స్‌లో నటించిన ఏకైక నటిగా సరోజాదేవి. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకుగాను ప్రభుత్వం ఆమెను 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

**ఆమె ఎప్పటికీ ధృవతారే..**

తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో 200లకు పైగా సినిమాల్లో నటించిన సీనియర్ నటి సరోజాదేవి భౌతికంగా దూరమైనా.. సినీవినీలాకాశంలో ఆరని ధృవతారేనని ప్రముఖులు, సినీ అభిమానులు నివాళి అర్పిస్తున్నారు. ఆమె మరణం సినీ పరిశ్రమకు తీరని లోటని.. ఒక శకం ముగిసిందంటూ సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఆమెతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

"సరోజాదేవి కన్నుమూశారని తెలిసి బాధపడ్డాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. 1955 నుంచి తెలుగు, కన్నడ, తమిళ చిత్రాల్లో నటించి చిత్రసీమపై తనదైన ముద్ర వేశారు. భూకైలాస్, పాండురంగ మహత్యం, సీతారామ కళ్యాణం, జగదేకవీరుని కథ, శకుంతల, దానవీర శూర కర్ణ, ఆత్మబలంలాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. బి.సరోజాదేవి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "200లకు పైగా సినిమాల్లో తన అభినయంతో ఆకట్టుకున్న సరోజాదేవి ఇక లేరనే వార్త బాధించింది. భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. ఆమె పేరు చెప్పగానే ఎన్నో గొప్ప పాత్రలు గుర్తొస్తాయి. ఆమె మరణం పరిశ్రమకు తీరని లోటు. సరోజాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాళి అర్పించారు.

"దక్షిణ భారత సినీ పరిశ్రమలో ధ్రువతారగా వెలిగిన పద్మభూషణ్ సరోజాదేవి మరణ వార్త అత్యంత బాధాకరం. అప్పట్లో తెలుగులో ఎన్టీఆర్, తమిళంలో ఎంజీఆర్, కన్నడంలో రాజ్ కుమార్‌లతో ఏకకాలంలో హిట్ సినిమాల్లో నటించిన హీరోయిన్ సరోజాదేవి. మా నాన్న ఎన్టీఆర్ కాంబినేషన్‌లో 20 సంవత్సరాల కాలంలోనే దాదాపు 20 చిత్రాల్లో హీరోయిన్‌గా నటించారు. ఆయనతో శ్రీరాముడి పక్కన సీతాదేవిగా, రావణాసురుడి పక్కన మండోదరిగానూ నటించిన ప్రత్యేకత ఆమె సొంతం. సరోజాదేవి జీవితం రాబోయే తరాల వారికి స్ఫూర్తి" అని నటుడు బాలకృష్ణ నివాళి ప్రకటించారు. "సినీ పరిశ్రమలో ఒక శకం ముగిసింది. దక్షిణాదిలో ఇంకొకరు సొంతం చేసుకోలేని ఘనతను సరోజాదేవి సొంతం చేసుకున్నారు. ఎప్పుడు బెంగళూరుకు వెళ్లినా ఆమెను కలిసేదాన్ని. ఆమె ఎప్పుడు చెన్నైకి వచ్చినా నన్ను కలిసేవారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి." నటి ఖుష్బూ పోస్టు పెట్టారు. "సరోజాదేవి నన్ను ఎప్పుడు చూసినా ప్రేమగా పలకరించేవారు. నాకు తల్లితో సమానం. భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు. ఆమెతో ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. ఆమె ఇక లేరనే వార్త విన్నప్పటినుంచి కన్నీరు ఆగడం లేదు. నేను మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకున్న మా అమ్మకు బాధాతప్త హృదయంతో వీడ్కోలు పలుకుతున్నాను" అని నటుడు కమల్‌హాసన్ నివాళి అర్పించారు.

# రిషబ్ లైనప్ వైవిధ్యం...



'కాంతార'తో బాక్సాఫీస్ వద్ద హిట్ కొట్టిన రిషబ్ శెట్టి పలు భాషల్లో.. హిస్టారికల్, మైథలాజికల్ ఫాంటసీ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం 'కాంతార' ప్రీక్వెల్ 'కాంతార: ఛాప్టర్ 1'లో నటిస్తున్నాడు. స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీని హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తోంది. ఈ అక్టోబరు 2న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్'లోనూ రిషబ్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సందీప్ సింగ్ నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీ జనవరి 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశముంది. అలాగే, '1770 మూవీ' పట్టాలకెక్కనుంది. బంకించంద్ర ఛటర్జీ నవల.. ఆనంద్ మర్ ఆధారంగా దీన్ని తీర్చిదిద్దనున్నారు.. ఈ సినిమాకు 'ఆకాశవాణి' ఫేమ్ అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. అశుతోష్ గోవారికర్ దర్శకత్వం వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయల బయోపిక్‌లోనూ రిషబ్ భాగమయ్యారు. ఈ చిత్రానికి విష్ణువర్ధన్ ఇందూరి ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తున్న 'జై హనుమాన్'లో హనుమంతుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రం 'హను-మాన్'కు సీక్వెల్గా రూపుదిద్దుకుంటోంది. ఇలా రిషబ్‌శెట్టి వేర్వేరు కాలాలు, నేపథ్యాలు, ఇతివృత్తాలకు సంబంధించిన చిత్రాల్లో భాగమై, ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

# ఐఎఫ్ఎఫ్ఎం బరిలో కల్కి-2898



ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ (ఐఎఫ్ఎఫ్ఎం) నామినేషన్స్ జాబితా విడుదలైంది. తెలుగు నుంచి 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రం విభాగం రేసులో ఉంది. 'హెూమ్ బౌండ్', 'ఎల్2: ఎంపురాన్', 'మహారాజ్', 'స్త్రీ 2', సూపర్ బోయ్స్ ఆఫ్ మాలేగావ్ తదితర సినిమాలతో పోటీ పడుతోంది. బెస్ట్ యాక్టర్ కేటగిరీలో.. మోహన్‌లాల్ (ఎల్2: ఎంపురాన్), అభిషేక్ బచ్చన్ (ఐ వాంట్ టు టాక్), ఆదర్శ్ గౌరవ్ (సూపర్‌బోయ్స్ ఆఫ్ మాలేగావ్), ఇషాన్ ఖట్టర్ (హెూమ్ బౌండ్), విశాల్ జెత్వా (హెూమ్ బౌండ్), జునైద్ ఖాన్ (మహారాజ్) పోటీ పడుతున్నారు. బెస్ట్ యాక్టర్ ఫిమేల్ కేటగిరీ నామినేషన్స్‌లో అంజలీ శివరామన్ (బ్యాడ్‌గర్ల్), భనితా దాస్ (విలేజ్ రాక్‌స్టార్స్ 2), కరీనా కపూర్ (ది బకింగహామ్ మర్డర్స్), శ్రద్ధాకపూర్ (స్త్రీ 2), తిలోత్తమ షోమ్ (షాడోబాక్స్) ఉన్నారు. ఆగస్టు 14న విజేతల వివరాలు ప్రకటించనున్నారు. మెల్బోర్న్ (ఆస్ట్రేలియా)లో ఆగస్టు 14నుంచి 24వరకూ వేడుక జరగనుంది. గతేడాది జూన్ 15నుంచి ఈ జూన్ 14వరకూ విడుదలైన ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకున్నారు.

# అలరిస్తున్న 'రంగనాయకి'




ప్రవీణ పరుచూరి దర్శకురాలిగా పరిచయమవుతున్న చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూలై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ ఆకట్టుకోవడం తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలోని 'రంగనాయకి' సాంగ్ లిరికల్ వీడియో రిలీజైంది. గ్రామీణ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ మెలోడీ సాంగ్ అభిమానులను అలరిస్తోంది. మణిశర్మ పాటను కంపోజ్ చేశారు. ధనుంజయ్ సీపాన ఆలపించారు. చైతన్య ప్రసాద్ లిరిక్స్ అందించారు. ఈ చిత్రంలో రవీంద్ర విజయ్, బెనర్జీ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## ఆన్‌స్క్రీన్.. ఆఫ్‌స్క్రీన్

# ప్రభాస్ ప్రభాసే!



'కన్నప్ప' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నటి ప్రీతి ముకుందన్. ఆ సినిమాలో కీలక పాత్ర పోషించిన ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ప్రీతి మాట్లాడారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్ అని వ్యాఖ్యానించారు. "కన్నప్పలాంటి భారీ ప్రాజెక్ట్ అనుకోకుండా అవకాశం వచ్చింది. కొన్నిసార్లు మన ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద సినిమాలు వెతుక్కుంటూ వస్తాయి. సవాలుగా ఉండే పాత్రలంటే నాకు ఇష్టం. అవి కష్టంగా ఉన్నప్పటికీ గుర్తింపు తెస్తాయి. అలాంటి పాత్రలు ఉంటే ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధమే. కన్నప్పలో ప్రభాస్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన ఎక్కడుంటే అక్కడ పాజిటివిటీ ఉంటుంది. ఆయన ప్రత్యేకత స్క్రీన్‌పైన కూడా స్పష్టంగా కనిపించింది. నిజ జీవితంలోనూ ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్. ఆయన పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ సాధారణంగా ఉంటారు. ఎవరినీ చిన్నచూపు చూడరు. సెట్లో అందరినీ గౌరవిస్తారు" అని ప్రీతి ముకుందన్ చెప్పారు.



# 20న విశాఖలో వీరమల్లు ప్రీరిలీజ్

మరికొన్ని రోజుల్లో 'హరి హర వీరమల్లు'గా పవన్ కల్యాణ్ తెరపై కనిపించనున్నారు. ఆయన హీరోగా నటించిన ఈ సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన ఈ సినిమా రన్‌టైమ్ 2:42 నిమిషాలు. మరోవైపు, ఇప్పటికే ప్రమోషన్స్ షురూ చేసిన చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీస్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. విశాఖపట్నంలో ఈనెల 20న ఈ వేడుక నిర్వహించనున్నారు. అభిమానుల కోసం మరో రెండు సర్‌ప్రైజ్‌లు ఇవ్వనున్నట్టు టీమ్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మూవీ మేకింగ్ వీడియో, ఓ పవర్ఫుల్ సాంగును త్వరలో విడుదల చేయనున్నట్టు తెలిపింది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, 'తార తార, 'ఎవరది ఎవరది' తదితర పాటలు ప్రేక్షకులను అలరించాయి.